
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

శ్రీశైల దేవస్థానంలో పదోన్నతులపై హైకోర్టు మొట్టికాయలు..

అమరావతి, ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : శ్రీశైల దేవస్థానంలో ఈ ఏడాది జనవరి 16న ఇచ్చిన పదోన్నతుల్లో అనర్హులు లబ్దిపొందారు. ఈ పదోన్నతులను సవాల్ చేస్తూ పలువురు అర్చకులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారించిన గౌరవ హైకోర్టు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మ శాఖ కమిషనర్ ఇచ్చినటువంటి ఉత్తర్వులను నిలిపివేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖను ఆదేశించింది. అర్చుడిగా ఉన్న ఎం రవి కుమార్ స్వామికి అర్హత లేకున్నా కూడా ముఖ్య అర్చకుడిగా పదోన్నతులు కల్పించారని విచారణలో గుర్తించిన హైకోర్టు వెంటనే ఆయన పదోన్నతి నిలిపివేయాలని తీర్పు వెలువరించింది.

సంపుటి : 23 | సంచిక : 308 | ది. 6-2-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

ఢిల్లీలో హోరాహోరీ పోరు

ఆ పార్టీకే ఎడ్జ్-తేల్చేసిన ఎగ్జిట్ పోల్స్ ..!

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై ఇవాళ సాయంత్రం నుంచి ప్రకటిస్తున్న ఎగ్జిట్ పోల్స్ దాదాపు ఒకే విధమైన అభిప్రాయాన్ని వెల్లడించాయి. ఢిల్లీ ఎన్నికల్లో అధికార ఆప్, విపక్ష బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగినట్లు మెజార్టీ ఎగ్జిట్ పోల్ సంస్థలు అంచనా వేశాయి. అలాగే ఇంత గట్టి పోటీలో ఓటర్లు ఎవరికి ఎడ్జ్ ఇచ్చారన్న అంశంపైనా దాదాపు మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ ఒకే విధమైన అభిప్రాయాన్ని పంచుకున్నాయి.

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ఢిల్లీ ఎన్నికలపై ఇవాళ వెలువడిన మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ బీజేపీకి ఆధిక్యాన్ని కట్టబెట్టాయి. అధికార ఆప్ కు రెండో స్థానం మాత్రమే ఇచ్చాయి. అయితే మరికొన్ని పోల్స్ మాత్రం ఆప్ మళ్లీ గెలిచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి. కాంగ్రెస్ విషయంలో మాత్రం అయితే గరిష్టంగా సున్నా నుంచి 3 సీట్లు లభిస్తాయని దాదాపుగా అన్ని సంస్థలు తేల్చిచెప్పేశాయి. దీంతో ఢిల్లీ ఎన్నికల్లో అసలు పోరు బీజేపీ, ఆప్ మధ్యే జరిగిందని తెలుస్తోంది.ఇవాళ వెలువడిన ఎగ్జిట్ పోల్స్ చూసుకుంటే మ్యాట్రిజ్ బీజేపీకి 35-40, ఆప్ కు 32-37 సీట్లు, కాంగ్రెస్ కు 0-1 సీట్లు ఇచ్చింది. అలాగే పీపుల్స్ పల్స్ బీజేపీకి 51-60 సీట్లు, ఆప్ కు 10-19 సీట్లు ఇచ్చింది. పీమార్క్ ఎగ్జిట్ పోల్ బీజేపీకి 39-49 సీట్లు, ఆప్ కు 21-31 సీట్లు, కాంగ్రెస్ కు 0-1 సీట్లు ఇచ్చింది. అలాగే జేవీసీ తమ పోల్ లో బీజేపీకి 39-45 సీట్లు ఇవ్వగా.. ఆప్ కు 22-31, కాంగ్రెస్ కు 0-2 సీట్లు ఇచ్చింది. పీపుల్స్ ఇన్ సైట్ బీజేపీకి 40-44 సీట్లు, ఆప్ కు 25-29 సీట్లు, కాంగ్రెస్ కు ఒక్క సీటు ఇచ్చింది. చాణక్య స్ట్రాటజీస్ బీజేపీకి 39-44 సీట్లు, ఆప్ కు 25-28 సీట్లు, కాంగ్రెస్ కు 2-3 సీట్లు ఇచ్చింది. పోల్ డైరీ బీజేపీకి 42-50 సీట్లు, ఆప్ కు 18-25 సీట్లు, కాంగ్రెస్ కు 0-2 సీట్లు ఇచ్చింది. డీవీ రీసెర్చ్ బీజేపీకి 36-44 సీట్లు, ఆప్ కు 26-34 సీట్లు ఇచ్చింది. వీప్రెసైడ్ తమ సర్వేలో ఆప్ కు 46-52 సీట్లు, బీజేపీకి 18-23 సీట్లు, కాంగ్రెస్ కు 0-1 సీట్లు ఇచ్చింది. జీనియా తమ సర్వేలో ఆప్ కు 33-38 సీట్లు, బీజేపీకి 31-36 సీట్లు ఇచ్చింది. ప్రాంతీయ సంస్థల సర్వేల్ని చూస్తే కేకే సర్వే ఎగ్జిట్ పోల్ ప్రకారం 70 సీట్లున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆప్ ఈసారి 44 సీట్లు సాధించబోతున్నట్లు అంచనా వేశారు. అలాగే విపక్ష బీజేపీకి మాత్రం 26 సీట్లకు పరిమితం అవుతుందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కడం లేదని తేల్చేశారు. హైదరాబాద్ కు చెందిన మరో సంస్థ ఆబ్సల్యూట్ పొలిటికో మాత్రం ఢిల్లీ ఎన్నికల్లో అసెంబ్లీలోని 70 సీట్లలో బీజేపీకి ఏకంగా 43-52 సీట్లు దగ్గబోతున్నట్లు తెలిపింది. అధికార ఆప్ కు కేవలం 15-27 సీట్లు మాత్రమే లభించబోతున్నట్లు ఎగ్జిట్ పోల్ తేల్చింది. అటు కాంగ్రెస్ కు 0-2 సీట్లు దక్కవచ్చని తెలిపింది.

పవన్ అనూహ్య నిర్ణయం - గేమ్ ఛేంజర్..!!

ఏపీలో రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమిలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమిలో భాగస్వాములుగా ఉంటూనే సొంతంగా బలోపేతం కావటం పైన బీజేపీ, జనసేన కొత్త కార్యాచరణతో ముందుకెళ్తున్నాయి. ఢిల్లీ కేంద్రంగా మంత్రాంగం సాగుతోంది. కొద్ది రోజులుగా మౌనంగా కనిపిస్తున్న పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న పవన్.. ఇప్పుడు ఏపీతో పాటుగా దక్షిణాది రాష్ట్రాల పైన ఫోకస్ చేసారు. రాజకీయం గా పవన్ నిర్ణయం గేమ్ ఛేంజర్ గా నిలిచే అవకాశం ఉంటుందని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

-విజయవాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :

జమిలి ఎన్నికల దిశగా.. మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇదే సమయంలో దక్షిణాదిన ఏపీలో మినహా.. మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో లేదు. ఏపీలోనూ కూటమి భాగస్వామిగా ఉంది. దక్షిణాదిలో ఎంతో కాలంగా ఎదగాలని చూస్తున్న బీజేపీ కర్ణాటకకు మాత్రమే పరిమితం అయింది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ కు దక్షిణాది రాష్ట్రాల బాధ్యతలు అప్పగించేలా కసరత్తు జారుతోంది. తిరుపతి లడ్డూ వివాదం వేళ పవన్ కల్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు డిమాండ్ తెర మీదకు తెచ్చారు. దేశ వ్యాప్తంగా పవన్ డిమాండ్ కు మద్దతు లభించింది.

ఇప్పుడు పవన్ కొత్త యాత్ర ప్రారంభిస్తున్నారు.. హైందవ ధర్మ పరిరక్షణ కోసం సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటే లక్ష్యంగా పవన్ అడుగులు వేస్తున్నారు. ఇందు కోసం మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా ఐదు రోజుల పాటు దక్షిణ భారత దేశంలోని ప్రముఖ ఆలయాలను సందర్శించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముందుగా కేరళ, తమిళ నాడులోని ప్రముఖ ఆలయాలను దర్శించుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ముందుగా పవన్ త్రివేంద్రం నుంచి ఆలయాల సందర్శనను ప్రారంభించనున్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం సందర్శనకు వెళ్తున్నారు.

పవన్ డిమాండ్.. ఆ తరువాత వరుసగా ప్రముఖ ఆలయాలను సందర్శించేలా పవన్ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. వ్యక్తిగత టూర్ లో భాగంగా సింగపూర్ పవన్ కల్యాణ్ వెళ్లి వచ్చారు. ఇప్పుడు ఏపీతో సహా తెలంగాణ, కేరళ, తమిళనాడులో ఎన్డీఏ బలోపేతం దిశగా కొత్త వ్యూహాలతో ముందుకు వెళ్తు న్నారు. పవన్ డిమాండ్ చేస్తున్న సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కోసం ఇప్పటికే ఆరెస్సెస్ ముఖ్య నేతలు సైతం మద్దతు ఇచ్చారు. దీంతో..బీజేపీ నాయకత్వం సైతం భవిష్యత్ రాజకీయ వ్యూహాల్లో భాగంగా ఆచితూచి వ్యవహరిస్తోంది. పవన్ తాజా నిర్ణయం దక్షిణాదిన రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది. ఇక, ఇటు ఏపీలోనూ జనసేన ప్లీనరీ వేదిక నుంచి పవన్ రాజకీయంగా కీలక నిర్ణయాల ప్రకటనకు సిద్ధం అవుతున్నారు.

సమిష్టి కృషితోనే రాష్ట్రానికి మేలు

- రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : కలిసికట్టుగా ఉండటం వల్లే విశాఖ స్టీల్ ను కాపాడుకోగలిగాం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇకముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, బీజేపీ నేతలు మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సమిష్టి కృషితో విశాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్ కు నిధులు తెచ్చుకోగలిగామని చెప్పారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రులు, ఎంపీలు చేస్తున్న కృషిని లోకేష్ అభినందించారు. అతి తక్కువ కాలంలో విశాఖ స్టీల్ తో సహా అనే సమస్యల పరిష్కారం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని లోకేష్ అన్నారు.

ఉచిత బస్సు ... ఖజానాకు ఆరు వేల కోట్లు ఖర్చు..?

భారీ పథకాలను కనుక ఒకసారి ప్రారంభిస్తే వాటిని ఆపకుండా నిరంతరాయంగా కొనసాగించాలి. ఏపీలో సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఉన్నా కూడా ఆచరణలో మాత్రం అడుగులు ముందుకు పడడం లేదు. దానికి కారణం ఆర్థికంగా ఉన్న ఇబ్బందులే. ఖజానా వట్టిపోయిన నేపథ్యం ఉంది. గట్టిగా చెప్పాలీ అంటే దైనందిన ఖర్చుల కోసమే ఇబ్బందులు పడే నేపథ్యం ఉంది. దాంతో భారీ పథకాలను కనుక ఒకసారి ప్రారంభిస్తే వాటిని ఆపకుండా నిరంతరాయంగా కొనసాగించాలి.అందుకే పెద్ద బరువుని మోయగలమా లేదా అన్నది సర్కార్ ఒకటికి పదిసార్లు ఆలోచిస్తోంది. అలా చూస్తే కనుక ఉచిత బస్సు సదుపాయం మహిళలకు కల్పిస్తామని కూటమి పెద్దలు గత ఏడాది ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. కానీ దాని లెక్క తీస్తే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారమే అని తేలుతోంది.

అమరావతి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ఇక ఉచిత బస్సు విషయంలో అనేక డేట్లు ప్రకటించారు. మంత్రులు కూడా అదిగో ఇదిగో అన్నారు. చూడబోతే ఏకంగా ఎనిమిది నెలల కాలం గడచిపోయింది. మొదట దసరా ఆ తరువాత సంక్రాంతి అన్నారు ఇపుడు ఉగాదీ అని అంటున్నారు. ఉగాది పండుగ కూడా ఎంతో దూరం లేదు. మార్చి 30న ఉగాది పండుగ ఉంది. అంటే గట్టిగా యాభై రోజులు అన్న మాట. మరి ఈసారి రయ్ రయ్ మంటూ ఉచిత బస్సు ఏపీ రోడ్ల మీద తిరుగుతుందా అంటే ఇంకా ఆలోచించాల్సిందే అని అంటున్నారు. ఎందుకంటే ఈ ఉచిత బస్సు ఏపీకి కొత్తది కానీ కర్ణాటక తెలంగాణాలలో అమలు చేస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాలలో కూడా ఏపీకి చెందిన ఆర్టీసీ అధికారులు మంత్రుల బృందం కూడా పర్యటించి ఈ పథకం గురించి అక్కడ అమలు తీరు సాదక బాధకాలను తెలుసుకున్నారు. ఇక హోం శాఖ, రవాణాశాఖ, మహిళ శిశు సంక్షేమశాఖకు చెందిన మంత్రులతో కూడిన కమిటీ తెలంగాణా కర్ణాటకలలో పర్యటించింది. ఆ తరువాత మంత్రుల కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పలు కీలకమైన అంశాలు ఉన్నాయని అంటున్నారు. ఆయా రాష్ట్రాలలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం ఉంది. దాంతో చాలా చోట్ల పురుషులకు సీటు కూడా దొరకడం లేదు, అనేక రూట్లలో ఇదే పరిస్థితి ఉందని అంటున్నారు. అదే విధంగా అంతర్రాష్ట్ర సర్వీసులకు మాత్రమే ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తున్నారు. అంటే పొరుగు రాష్ట్రాల సరిహద్దుల దాకా నడిపి అక్కడితో ఉచిత బస్సుని ఆపేస్తున్నారు. అలా కొన్ని సర్వీసులకు మాత్రమే ఉచిత బస్సు పథకాన్ని పరిమితం చేశారు అని అంటున్నారు. ఇక అసలు విషయానికి వస్తే మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల ఆయా రాష్ట్రాలలో ఖజానా మీద పెను భారమే పడింది నివేదికలో ప్రస్తావించారు. దాంతో తప్పనిసరిగా ఆర్టీసీ చార్జీల ధరలను పెంచారు. దాని వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందిగా మారిందని ఆ నివేదికలో ప్రస్తావించారు. ఉచిత బస్సుల కారణంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించలేదని తెలంగాణాలో ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చారు అని అంటున్నారు. అంతే కాదు ఆ రెండు రాష్ట్రాలలో ఆటో కార్మికుల నుంచి కూడా ప్రభుత్వాలకు నిరసనలు వినిపిసున్నాయని అంటున్నారు. దీంతో ఏపీలో ఉచిత బస్సు సేవలను అందించాలీ అంటే ఎక్కువ బస్సులను కొనుగోలు చేయడం అలాగే అదనపు సిబ్బందిని నియమించడం ద్వారానే పొరుగు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు ద్వారా ఏర్పడిన లోపాలను అధిగమించగలమని మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదికలో సూచించింది. ఇలా అనేక సమస్యలు ఈ ఉచిత బస్సు పథకం అమలులో ఉన్నాయని అంటున్నారు. వీటిని అధిగమించాలి అంటే ప్రభుత్వం నెలకు ఉచిత బస్సు పథకానికి ఏకంగా నాలుగు నుంచి అయిదు వందల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని లెక్క తేలింది. అంటే ఏడాదికి అక్షరాలా ఆరు వందల కోట్లు అని అంటున్నారు. మరి ఇపుడున్న ఆర్థిక పరిస్థితులలో ఇంత పెద్ద మొత్తం కూటమి ప్రభుత్వం ఖర్చు చేయగలదా అన్నదే చర్చగా ఉంది. ఉగాదికి ఉచిత బస్సు అమలు అవుతుందా అంటే వేచి చూడాల్సి ఉంది.

రోగుల సంతృప్తే సేవలకు ప్రాతిపదిక

- సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్లు, అడ్మినిస్ట్రేటర్లు సమన్వయంతో పనిచేయాలి
- 30 పాయింట్ల కార్యాచరణ ప్రణాళికను మరింత పటిష్టంగా అమలు చేయాలి
- ఏపీ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి, ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల విషయంలో రోగులు సంతృప్తి చెందడమే ప్రాతిపదికగా డాక్టర్లు పనిచేయాలని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లో(జిజిహెచ్‌లు) సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్లు, అడ్మినిస్ట్రేటర్లు సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాల్ని సాధించగలుగుతారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిజిహెచ్‌ల సూపరింటెండెంట్లతో ఐవిఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ పై బుధవారం వెలగపూడి ఏపి సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా, పరిశుభ్రత, మందుల సరఫరా, సిబ్బంది ప్రవర్తన, అవినీతి తదితర అంశాలపై ఐవిఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫీడ్ బ్యాక్ మేరకు ఎక్కడెక్కడ లోపాలున్నాయో సవరించుకుని సేవల్ని మెరుగుపర్చుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వాసుపత్రుల్లో 30 పాయింట్ల కార్యాచరణ ప్రణాళిక అమలు విషయంలో కొంతమేర ప్రగతి కనిపించినప్పటికీ మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వా సుపత్రుల్లో స్ట్రెచర్లు, వీల్ చెయిర్లు లేక గర్భిణిలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి చిన్న చిన్న సమస్యల పట్ల దృష్టి సారించాలన్నారు. ఉదయం రోగుల్ని ఏ డాక్టరైతే చూస్తారో టెస్ట్ ల రిపోర్టులొచ్చాక సాయంత్రం అదే డాక్టర్ చూసేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఐవిఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫిర్యాదులాధారంగా సేవల్ని మెరుగుపర్చేందుకు సూపరింటెండెంట్లు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, పేద రోగులు సంతృప్తి చెందేలా సేవలందించే విషయంలో ఏ మాత్రం తాత్సారం ఉండకూడదని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఐవిఆర్ ఎస్ సర్వే ఆధారంగా సేవల్ని ఎంతమేరకు మెరుగుపర్చగలమనేది దృష్టిలో ఉంచుకుని పనిచేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సేవల విషయంలో సూపరింటెండెంట్లే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఇ-హెల్త్ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. రోగి ఏ ఆసుపత్రికి వెళ్లినా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ (ఇహెచ్ ఆర్) అందుబాటులోకొస్తే సేవలు మరింత సులభతరమవుతాయన్నారు. వైద్య విద్యా సంచాలకులు (డిఎంఇ) డాక్టర్ నరసింహం వర్చువల్ గా పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ గుడివాడ 11వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.No. 66/2024
in
O.S. No. 22/2021

Between :
Koganti Jyothi
------Pettioner/Plaintiff
And
Punukollu Revathi
-------Respondent/Defendant

పునుకొల్లు రేవతి,
w/o P.శేషగిరిరావు
R/o డోర్ నెం. 9/359,
4 వ లైను, రాజేంద్రనగర్,
గుడివాడ, కృష్ణా జిల్లా.

పై నెంబరు I.A నందు మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు కోర్టు వారు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ఇవ్వడమైనది. కావున పై I.A నెంబరులో మీరు వాయిదా రోజున ది. 27/02/2025 వ తేదీ ఉదయం గం. 10. 30. నిలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున సదరు పై I.A ను తీర్మానము చేయబడునని ఇందు మూలముగా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా : 27-02-2025

ఇట్లు :
ఎన్. ప్రభాకరరావు, బికాం. బియల్.
కె. రజని, బి.ఏ. బి.యల్.
అడ్వకేట్స్
డోర్ నెం. 8/276-1,
శ్రీరామపురం, గుడివాడ.

ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ 8వ అదనపు జిల్లా కోర్ట్‌లో

M.V.O.P. No.241/2022

Between :
Gandamaneni Manjula and 2 Others
------Petitioners
Thota Tirupathi Rao and 3 Others
-------Respondents

మొదటి ప్రతివాది :
Thota Tirupathi Rao, S/o. Veeraiah, Hindu, aged about 28 Years, Driver, Residing at Door No.41-29/4-85, Janda Chettu Center, Museum Road, Vijayawada, N.T.R.District.

పై నెంబర్‌లో మొదటి ప్రతివాది. 18-02-2025 తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో హాజరై ఏ విధమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానించెదరు.

శ్రీ కోర్టు వారి అనుమతితో
వాయిదా : 18-02-2025

ఇట్లు
తుమ్మల వెంకటదాస్
పిటిషనర్ తరపు న్యాయవాది
విజయవాడ

గ్రామ పంచాయితీ కార్యాలయం - వెల్లటూరు
జి.కొండూరు మండలం
టెండరు ప్రకటన

తేది. 05.02.2025.

కృష్ణాజిల్లా, జి.కొండూరు మండలం, వెల్లటూరు గ్రామ పంచాయితీ చెందిన 2025-26 సంవత్సరము కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజు వారి వేతనమునకు పనిచేయుటకు ఈ దిగువ షెడ్యూలు దాఖలు టెండర్లు ది.20-02-2025 మధ్యాహ్నం గం.3.00ల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. ఆసక్తి గలవారు నిర్ణీత ధరావత్తు చెల్లించి టెండర్లలో పాల్గొనవచ్చును. ఆఫీసు పనిచేయు వేళ యందు ఒక రోజు మాత్రం టెండరు షెడ్యూలు రూ.100/- చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తీసుకొనవచ్చును.

వ.నెం	పని పేరు	సంఖ్య	కాల పరిమితి	ఒక్కింటికి ధరావత్తు రూ.
1)	పారిశుధ్యం పనులు	11	ది.01-04-2025 నుండి ది.31-03-2026	500
2)	మంచినీటి సరఫరా పనులు	6	----	500
3)	వీధి దీపాలు రిపేర్లు	1	----	500

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యత కల్పించబడును.
2. పంచాయితీ నిధులు లభ్యత బట్టి వేతనం చెల్లించబడును.
3. వీది దీపములు రిపేర్లు పనులు యందు అనుబ్భావము కలిగిఉండవలెను
4. ఎటువంటి పరిస్థితిలో అయిన టెండర్లు వాయిదా వేసే అధికారము కార్యదర్శికి కలదు.
5. వయోపరిమితి 60 సం॥ల లోపు వారై యుండవలెను.

సం/- వేల్పూరి సుజానమ్మ
సర్పంచ్, వెల్లటూరు

సం/- బి.మురళీ
పంచాయతీ కార్యదర్శి, వెల్లటూరు

ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

కత్తిపూడి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : 36వ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా ఉప రవాణా శాఖ అధికారి శ్రీధర్ ఆదేశాల మేరకు బుధవారం కత్తిపూడిలో ఆటో డ్రైవర్స్ కు గూడ్స్ ఆటో డ్రైవర్స్ కు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని కత్తిపూడి మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించరాదని,అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన గుడ్ సమరటిన్ అనే పథకం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నవరం ఎస్సై శ్రీ హరిబాబు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

దోమల నివారణపై దృష్టి సారించాలని దిశ సభ్యుల వినతి

కాకినాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : కాకినాడ నగరంలో దోమలు విపరీతంగా పెరిగి అపారిశుధ్యం తాండవిస్తోందని దిశ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలితో పాటు నగరపాలక కమిషనర్ భావనకు వినతిపత్రం అందించారు. బుధవారం ఈ దిశ కమిటీ సభ్యులైన నందమూరి వినోద్, డి స్వాతి, వై సోనీ ఫ్లోరెన్స్ కలిసి కలెక్టర్, కమిషనర్లకు వినతి పత్రాన్ని అందించారు. కాకినాడ నగరంలో దోమలు విపరీతంగా పెరిగి మురికి కూపంగా అపారిశుద్ధం తాండవిస్తోందన్నారు. నగరంలో దోమలు నివారణకు ప్రత్యేక దృష్టి సాధించాలని మరుగుదొడ్ల గొట్టాలకు వలలు కట్టడంతో పాటు మురికికుంటలు, కాలువలలో ఫినాయిల్, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ఈ దోమల నివారణ చర్యలు, అపారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడంలో స్వచ్ఛంద సంస్థలతో పాటుగా ప్రజాసంఘాల నాయకులను భాగస్వాములు చేసి సుందర కాకినాడగా రూపుదిద్దేందుకు చర్యలు చేపట్టాలని వినోద్, ఫ్లోరెన్స్, స్వాతిలు జిల్లా కలెక్టర్, కమిషనర్లను కోరారు.

రాజశేఖరం విజయానికి సమిష్టిగా కృషి చేయాలి

● కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు

కాకినాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ విజయానికి కూటమి సభ్యులందరూ కృషి చేయాలని కౌడా చైర్మన్, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు అన్నారు.స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రైతు రైతు భవన్ లో నియోజకవర్గం పరిధిలోని ఓటమి సభ్యుల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్పా,భాజపా నాయకులు విత్తనాల వెంకటరమణ.టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ గారు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎన్నిక కూటమికి కీలకమని ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా ఘన విజయం సాధించేందుకు ఓటమి నాయకత్వం మొత్తం సహకరించాలని ప్రతి ఓటర్ను కలిసి అభ్యర్థి గురించి వివరించి ఓటు పడేలా కృషిచేసి విజయానికి సహకరించాలని కోరారు.

దివ్యాంగ బాలల మధ్య మాజీ మంత్రి మాగంటి బాబు జన్మదిన వేడుకలు

హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : మనం సంపాదించిన దానిలో కొంత మొత్తం సేవా కార్యక్రమాలకు వినియోగించాలని లేకుంటే మానవ జన్మకు సార్థకత లేదని విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ , ప్రముఖ పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ అన్నారు. బుదవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి హెండీ క్యాపెడ్ వెల్ఫేర్ సొసైటీ లో దివ్యాంగుల సమక్షంలో మాజీ మంత్రి , తెలుగు దేశం పార్టీ నాయకులు మాగంటి బాబు 65 వ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పుట్టగుంట సతీష్ కుమార్ మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి లో దివ్యాంగ పిల్లల మధ్య తన పుట్టినరోజు జరుపుకోవాలని అనుకోవటం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ముందుగా మాగంటి బాబు, సతీమణి మాగంటి పద్మవల్లి దేవి , పుట్టగుంట సతీష్ కుమార్ ఆశాజ్యోతి లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తనకు పూల మాలలు బోకే లు అందించే వారికి ఆంక్షలు విధించారు. తనకు ఎవరు పూలమాల వేయాలన్న ముందుగా ఏర్పాటు చేసిన ఆశాజ్యోతి నిధికి ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. ఆ రూపేణా ఒక్క గంటలో 4 లక్షల రూపాయల నిధి ఏర్పడింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన మాగంటి బాబు అభిమానులు ఆయనను నిలువెత్తు పూల దండలతో, శాలువాలతో సన్మానించారు. దివ్యాంగా పిల్లలకు స్వయంగా అల్పాహారం తినిపించారు అందజేశారు. మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి డైరెక్టర్ , సెక్రెటరీ మరీదు మాధవీ లత, వ్యవస్థాపకులు మరీదు వెంకటస్వామి, తెలుగు దేశం పార్టీ నాయకులు అక్కినేని చందు, కాపా శ్రీనివాసరావు, నూతక్కి వేణు, వేమూరి శ్రీనివాసరావు, వడ్డి వాసవి, పావులూరి రామారావు, బెక్కం శ్రీనివాసరావు, గారపాటి రామసీత , గారపాటి భాస్కరరావు , రామ్ కుమార్ , రామ్ లక్ష్మణ్ , జన సేన నాయకులు గరికపాటి నాగేశ్వరరావు, విజయవాడకి చెందిన కాకార్ల శంకరరావు మాగంటి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశా జ్యోతి కి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. అలాగే నూజివీడు కు చెందిన కాపా శ్రీనివాసరావు 50,000 వేల రూపాయలు ప్రకటించగా గన్నవరం కు చెందిన చిట్టూరి ఛాయాదేవి 50.000 వేల రూపాయలు విరాళం ప్రకటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో లయన్ నందిగ%శీ% స్వామి , లయన్ గోగినేని శ్రీధర్, లయన్ తాడి రంగారావు, లయన్ అట్లూరి శ్రీనివాసరావు , లయన్ లింగం స్వామి వెంకట్, లయన్ భూమా సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి లోని దివ్యాంగులందరికి మాగంటి నూతన వస్త్రాలు అందించి స్వీట్స్, ఫ్రూట్స్ అందించారు.

శాసనమండలి సభ్యులు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి ను శ్రీశైలం భగవాన్ శ్రీ కృష్ణ అఖిల భారత నిత్య అన్నదాన సేవాసంస్థ (యాదవ సత్రం) నాయకులు గొర్ల జయకుమార్ యాదవ్, దాసరి శ్రీనివాస్ యాదవ్ లతో పాటు మర్యాదపూర్వకంగా కలిసిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ మరియు ప్రముఖ వ్యాపారవేత్త నెరుసు రవి కుమార్ యాదవ్ తదితరులు..

–విజయవాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) :

బడ్జెట్ సమావేశంలో కౌన్సిల్ సభ్యుల ప్రశ్నల వర్షం

అమలాపురం,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : అమలాపురం మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి అధ్యక్షతన జరిగిన బుధవారం బడ్జెట్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ పట్టణంలో ఎంత మంది వార్డు సెక్రటరీ ఉన్నారంటూ అధికారులను ప్రశ్నలు సంధించగా కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్ నందు ఐసిఐసిఐ బ్యాంక్ పన్ను వసూళ్లు మిగిలిన షాపుల పన్నులు వసూలు, మంచినీటి కుళాయిల పన్నులు వసూలుపై శ్రద్ధ వహించకుండా అనవసరమైన వాటిపై శ్రద్ధ వహిస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా పన్నులు వసూలు పై శ్రద్ధ వహించాలని సూచించారు.దీనిపై కమిషనర్ రాజు మాట్లాడుతూ త్వరలో ఓ ప్రణాళికబద్ధంగా నోటీసులు ఇచ్చి పన్నులు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. మరొక కౌన్సిల్ సభ్యురాలు గండి దేవి హారిక జనరేటర్ల వినియోగంపై ఎంత ఖర్చు చేసారు అంటూ నిలదీశారు. అధికారులు చెప్పే ఖర్చులకు జనరేటర్ ల వినియోగంపై ఎటువంటి పొంతనలేదని అసహనం వ్యక్తం చేశారు, అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ పై ఎంత ఖర్చు చేశారు అంటూ ఎన్ని డ్రైనేజీలు ఉన్నాయంటూ అధికారులను నిలదీశారు, అదేవిధంగా పట్టణంలో నెలకొన్న దోమల బెడద పై ఫోగ్ స్ప్రే చేయాలని , డ్రైనేజీ మురుగునీట్లపై దోమల మందు పిచికారి చేయాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై అధికారులు డ్రైనేజీ వ్యవస్థ సుమారు పట్టణంలో 12 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని తెలిపారు. అదేవిధంగా జనరేటర్లు వినియోగంపై డీజిల్ ఖర్చుపై 2023– 24 గాను ఎనిమిది లక్షలు ఖర్చు కాగా 2025 26 వరకు గాను 35 లక్షల అంచనా వేయడం జరిగిందని వారు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ పై నెలకొన్న దోమ నివారణకై ఫోగ్ స్ప్రే చేయడం జరుగుతుంది అని మురుగునీటిపై దోమల మందు వేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు గోపాల్ రాజేష్ తిక్క సత్యలక్ష్మి, మున్సిపల్ ఏఈ భాస్కర్, ఆర్వో లక్ష్మి, అకౌంటెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలి

● రానున్న 25 రోజులు అత్యంత కీలకం ● వివిధ సబ్జెక్టుల్లో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి ● ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లకు స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

కాకినాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ప్రభుత్వ జూనియ–ర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టరు షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాలులతో ఇంటర్మీడియట్ ఫ్రీ ఫైనల్ పరీక్షల ఉత్తీర్ణశాతం వివరాలు,మార్చి ఒకటి నుంచి జరగనున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత వంటి అంశాలపై జిల్లా కలెక్టరు షణ్మోహన్.. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నాయని,ఈ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియెట్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థుల విద్యా బోధనలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జిల్లాలో నేటి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి ఒకటి నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయన్నారు.ఈ నేపథ్యంలో ఫ్రీ ఫైనల్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా రానున్న 25 రోజులు జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులను వివిధ కేటగిరీలుగా విభజించి చదివించాలన్నారు. వివిధ సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై మరింత దృష్టి సారించి,ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. తరగతులకు సెల్ ఫోన్ తీసుకువచ్చే విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. సమావేశంలో డిఐఈవో జీజీకే.నూకరాజు,ఆయా కళాశాలలో ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ది బెస్ట్ చెప్పిన పెద్దలు

విస్సన్నపేట,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల డోనర్ కుక్కడపు మోహన రావు కుమారుడు కె.వి నాగేశ్వరరావు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పెన్నులు పంపిణీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు మాట్లాడుతూ మీరు మంచి మార్కులతో పాస్ కావాలని మీరు కోరుకున్న గ్రూపులో సీటు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. అప్లికేషన్ రూపాయి మాత్రమేనని ప్రైవేట్ విద్యాసంస్థల వలె కాకుండా 30 సంవత్సరాల అనుభవం కలిగిన క్వాలిఫైడ్ లెక్చరర్స్ తో విద్యా బోధన అందించడం జరుగుతుందని ఉచితంగా మెరుగైన విద్యను అందిస్తున్నామని హాస్టల్ వసతులతో పాటు సైన్స్ మరియు ఆర్ట్స్ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని కళాశాల సిబ్బంది పంపిణీ చేసిన స్లిప్పులలో మీరు కోరుకునే కోర్సు ప్రాసి రిఫరెన్స్ సెల్ నెంబర్ ఇవ్వవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కుక్కడపు మోహనరావు అండ్ ముత్తం శెట్టి సీతారామయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే లెక్చరర్లతో పాటు జిల్లా పరిషత్ హై స్కూల్ ఇన్ చార్జి హెచ్ఎం ప్రసాద్ తదితరులు మంచి ర్యాంకులు సాధించాలని చెప్పటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.

పంట పొలాల్లో నీటి కుంటలతో.. పొలం పచ్చగా.. సమాజం సుభిక్షంగా..

● కార్యక్రమం ఒకటే.. ప్రయోజనాలు అనేకం ● రైతులకు కార్యక్రమం ప్రాధాన్యతను తెలియజెప్పండి ● ఒక రైతు.. ఒక నీటి కుంట నినాదంతో ముందుకెళ్లాలి ● జిల్లా, క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : పంట పొలాల్లో నీటి కుంటల (ఫార్మ్ పాండ్స్)తో పొలం పచ్చగా.. సమాజం సుభిక్షంగా ఉంటుందని, ఒక కార్యక్రమంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి జిల్లాస్థాయి అధికారులతో కలిసి ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులతో పాటు సగటు రోజువారీ వేతనాలు, పశువుల షెడ్లు, పంట పొలాల్లో నీటి కుంటల పనులు తదితరాల్లో పురోగతిని సమీక్షించారు. ఇప్పటికే ప్రారంభించిన పనుల సత్వర పూర్తికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నరేగా అనుసంధానంతో పైసా ఖర్చు లేకుండా రైతుల పొలాల్లో నీటి కుంటల వల్ల పంటకు కావాల్సిన నీరు అందడమే కాకుండా భూగర్భ జలాల వృద్ధికీ దోహదం చేస్తాయన్నారు. మృత్తికా, పోషకాల క్రమక్షయాన్ని అడ్డుకునేందుకు ఈ కుంటలు ఉపయోగపడతాయని వివరించారు. ఇన్ని ప్రయోజనాలున్న నీటి కుంటల గురించి రైతులకు పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఒక రైతు ఒక నీటి కుంట నినాదంతో ముందుకెళ్లాలని.. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో 289 గ్రామ పంచాయతీల పరిధిలో 2,713 కుంటలు మంజూరయ్యాయని.. ఇప్పటికే 203 కుంటలు గ్రౌండింగ్ అయ్యాయని, మిగిలిన వాటికీ స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని పనులు ప్రారంభించి, పూర్తయ్యేలా చూడాలన్నారు. నరేగా–పల్లె పండగ కార్యక్రమం కింద పశువుల షెడ్లకు సంబంధించి 746 పనులు మంజూరు కాగా, 420 పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులపైనా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమీక్షించి, ఫిబ్రవరి 15లోగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా సీసీ రోడ్ల పనులనూ యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. ఈ నెల 11లోగా శ్రమ శక్తి సంఘాల రిజిస్ట్రేషన్‌ను పూర్తిచేయాలని ఆదేశించారు. నరేగా ద్వారా వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించాలని, పథకం కింద చేపట్టేందుకు గ్రామాభివృద్ధి, వ్యక్తిగత, సామాజిక పనులను గుర్తించాలని సూచించారు. ఉపాధి పనులపై ఎంపీడీవోలు ప్రతివారం సమావేశాలు నిర్వహించాలన్నారు. రూ. 300 రోజువారీ సగటు వేతన లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ చలనచిత్ర వాణిజ్య మండలి కమిటీ మెంబర్ గా సలాది శీను బాబు

కాకినాడ రూరల్,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి వారు నిర్మాతల మండలి క్యాటగిరిలో కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ వాకలపూడి గ్రామానికి చెందిన సలాది శ్రీనుబాబును ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ మెంబర్ ఎంపిక చేయడం జరిగింది ఈ సందర్భంగా కాకినాడ వాసులు ఆనందం వ్యక్తపరిచారు అలాగే సలాది శీను బాబు మాట్లాడుతూ ఈరోజు తెలుగు సినిమా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని సలాది క్రియేషన్స్ తరఫున నిర్మాతల మండలి ఫిలిం ఛాంబర్ సభ్యుడు గా ఎంపిక చేసిన కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అగ్ని బాధితులకు అండగా అమలాపురం కాంగ్రెస్ పార్టీ

అమలాపురం,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ఈదరపల్లి బొంతు వారి పేటలో మంగళవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన బాధితులకు అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి సుగ్గు ప్రసాద్ కలిసి బాధితులకు వంట సామాగ్రితో పాటు కిరాణా సామాన్లు, నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వ పరంగా నష్ట పరిహారం అందేలాగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ములేటి వెంకటేశ్వరరావు, ఏలేశ్వరపు రాధాకృష్ణ, విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

నేలలో కర్బన శాతం పెంచేందుకు రైతులు దృష్టి సారించండి – డిఎవా విజయ కుమారి

● కుంటముక్కలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న డిఎవా

జి.కొండూరు,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : నేలలో కర్బన శాతం పెంచేందుకు రైతులు దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి అన్నారు.మండలంలోని కుంటముక్కల గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎం.రామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో డిఎవా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె రబీ వరి సాగులో పాటించాల్సిన మెలుకువలపై రైతులకు అవగాహన కలిగించారు.కుటుముక్కలలో రెండు పంటలు సాగుచేస్తున్న రైతులు రభి వరిసాగు కోతల సమములో వారి పంట పొలాలలో నవధాన్యాలను చల్లితే నేల సంరక్షణ జరిగి నేలలో సూక్ష్మజీవుల సఖ్య పెరిగి నేల పొడిబారకుండా ఉంటుందని తెలియజేశారు.దీని వలన నేలలో కర్బన శాతం పెరుగుతుందని వివరించినారు.రైతులకు భవిష్యత్తులో ప్రభుత్వం కార్బన్ శాతాన్ని అంచనా వేసి కార్బన్ క్రెడిట్స్ రూపంలో మూల –ధనాన్ని అందించటకు సిద్ధంగా ఉందని తెలిపారు.గ్యాప్ పొలంబడి (GAP Polambadi) మేలైన సేద్యపు పద్ధతు లు ఈ రబీ సీజన్ లో కూడా ఆచరిస్తున్నందుకు కుంటముక్కల గ్రామ రైతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఎవా కార్యాలయం విజయవాడ నుంచి ఏడిఎ పిపి (ప్లాంట్ ప్రొడక్షన్) అనిత బాను,ప్రేమధార FPO జమలయ్య,స్థానిక రైతులు పాల్గొన్నారు

సుబ్బయ్య హోటళ్లపై ఆహారశాఖ అధికారులు తనిఖీలు

కాకినాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : కాకినాడ సుబ్బయ్య గ్రూపు హోటళ్ళపై బుధవారం సాయంత్రం ఆహార నియంత్రణ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఒక వినియోగదారుడు సుబ్బయ్య హోటల్లోనీ విక్రయాలు జరిపే వివిధ రకాల పొడులపై గడువు తేదీ ముద్రించక పోవడంతో ఫిర్యాదు తనిఖీ అధికారులకు చేరింది. దీంతో వారు తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. దీనిపై ఫుడ్ కంట్రోల్ శాఖ అధికారి బి శ్రీనివాస్, ఫుడ్ ఇన్స్పెక్టర్ కెవి సుబ్బారావులు కేసు నమోదు చేశారు..

శ్రీ తిరుపతమ్మ పెద్ద తిరునాళ్ళ మహోత్సవం సిద్ధమైన ముఖద్వారాలు

పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు లో ఈ నెలల్లో 11 వ తేది నుంది 15 వ తేదీ వరకు శ్రీ తిరుపతమ్మ పెద్ద తిరునాళ్ళ మహోత్సవాలు జరుగ నున్నాయి.11 తేదీ మంగళవారం ఉదయం 6–08 నిముషాలకు అఖండ జ్యోతి స్థాపన, హోమగుండం ప్రజ్వ లన, మరియు,తిరుముడి సమర్పణ తో తిరునాళ్ళ ప్రారంభం అవుతుంది. అలాగే రాత్రి 9–32 నిముషాలకు శ్రీ తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం తో తిరునాళ్ళ మొదటి రోజు ప్రారంభం అవుతుంది.ఆలా 5 రోజు లు మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది.కనుక విజయవాడ వేళ్ళు హైవే ముళ్ల పాడు అడ్డరోడ్డు వద్ద జగ్గయ్యపేట వేళ్ళు రోడ్డులో మక్కపేట వద్ద చిల్లకల్లు వద్ద భక్తుల కు స్వాగతం పలుకుతూ ఆర్చిలు ఏర్పాటు చేశారు.

రైతులను కాపాడండి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన కాకులపాడు రైతులు

కాకులపాడు పడకల శ్రీనివాసరావు కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు

హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా లోని రైతుల ధాన్యం ప్రభుత్వం వారు కొనుగోలు చేయుటలేదు. నానా కష్టాలు పడి ఎన్నో వ్యయప్రయాసల కోర్చి ధాన్యం పండించినా ఆర్.బి.కె. ల ద్వారా ధాన్యం కొనుగోలు చేయుట లేదు. ఎందుకని ప్రశ్నించగా మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయుటకు ముందుకు రావట్లేదు అని చెప్పుచున్నారు. ఇంకా మమూరు 50% ధాన్యం నూర్పిడి జరుగ వలసి యున్నది. అందువల్ల ప్రభుత్వం వారు వెంటనే తగు చర్యలు తీసుకొని ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రావలసిన సొమ్ము వెంటనే వారి ఖాతాలలో జమ చేసి రైతులను అధిక వడ్డీ భారం నుండి కాపాడవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమైనది.

శ్రీ శివయ్య మహా పడిపూజ లో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ):కొండాపూర్ డివిజన్ పరిధిలోని మస్తాన్ నగర్ కాలనీ లో జరిగిన శ్రీ శివయ్య మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాపూరి అనిల్,లక్ష్మయ్య, హరికృష్ణ,వెంకట్ రెడ్డి,రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న న్యాయవాదుల సమస్యల పై ప్రభుత్వాలు పరిష్కరించేలా ఎమ్మెల్సీ అభ్యర్థులు పోరాడాలి.

కరీంనగర్, ఫిబ్రవరి 5 (వార్తాప్రభ): ప్రస్తుతం జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వివిధ పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు దీర్ఘకాలంగా పెండింలో ఉన్న న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, అలాగే "న్యాయవాదుల రక్షణ చట్టం" తెస్తామని హామీ ఇస్తూ బాండ్ పేపర్ రాసిచ్చే ఎమ్మెల్సీ అభ్యర్థికే న్యాయవాదుల ఓట్లు పడుతాయని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థులను డిమాండ్ చేసారు. నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదుల పై దాడులు, హత్యలు జరుగుతున్న కూడా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే "అడ్వకేట్స్ ప్రొటెక్షన్ ఆక్ట్" ను తక్షణమే తీసుకురావాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. అలాగే ఉపాధ్యాయుల కోసం టీచర్స్ ఎమ్మెల్సీ ఉన్నట్టు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉన్నట్టు, చట్ట సభల్లో చట్టాల పై పూర్తి ఆవగాహన ఉన్న న్యాయవాదులకు కూడా న్యాయవాదుల ఎమ్మెల్సీని కూడా ప్రవేశపెట్టేందుకు చట్టం తీసుకురావాలని, దీని పై ఎమ్మెల్సీ అభ్యర్థులు గళం విప్పాలని బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. ఇదే కాకుండా ఆర్థికంగా వెనుకబడి కొత్తగా ప్రాక్టీస్ కు వచ్చే జూనియర్ న్యాయవాదులకు స్టయిఫండ్ పదివేల రూపాయిలు ఇచ్చే విధంగా, అలాగే జూనియర్ న్యాయవాదులకు ఆఫీస్ లు పెట్టుకునేందుకు బ్యాంకులు లోన్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఖర్చులతో జూనియర్ న్యాయవాదులకు చట్టాల పై ఆవగాహన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సెమినార్ లు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని, వీటితో పాటు న్యాయవాది మరణిస్తే ఇప్పుడున్న వెల్ఫేర్ ఫండ్ ఆరు లక్షల రూపాయలను ఇరవై లక్షలకు పెంచాలని, దీనికి ప్రభుత్వం వేయి కోట్ల నిధులు అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ కు కేటాయించాలని, అలాగే న్యాయవాదులకు గృహ సముదాయం ఉండేలా "రాష్ట్ర అడ్వకేట్స్ హౌసింగ్ సొసైటీ" ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల్లో అడ్వకేట్స్ కాలనీలు ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి న్యాయవాదులు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు పనుల కోసం వెళ్లేవారికి అక్కడి వసతి ఉండేలా "అడ్వకేట్స్ గెస్ట్ హౌస్" ను ఏర్పాటు చేయాలని, అలాగే న్యాయవాదులకు ఇప్పుడున్న హెల్త్ ఇన్సూరెన్సు ను రెండు లక్షల రూపాయల నుండి ఇరవై లక్షలకు పెంచడమే కాకుండా న్యాయవాదుల తల్లితండ్రులను కూడా ఈ పాలసీ క్రింద చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని, అలాగే న్యాయస్థాన సముదాయంలో న్యాయవాదులు, కక్షిదారులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అన్ని హంగులతో మౌళిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వమే ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థులు గళం విప్పి న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడి తెచ్చి న్యాయవాదుల సమస్యల పై పోరాడాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులను కోరారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా
పత్తి కొనుగోలు చేయాలి
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ఫిబ్రవరి 5 (వార్తాప్రభ):రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర చెల్లించి పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పత్తిని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ లోని చెన్నూర్ పత్తి మిల్లు, కిష్టంపేటలోని వరలక్ష్మి ఇండస్ట్రీస్, ఆదిశంకరాచారి జిన్నింగ్ మిల్లులు, కోటపల్లి మండల కేంద్రంలోని జి. ఆర్. మిల్లు, పారిపెల్లిలోని నవదుర్గ మిల్స్ లను ఆకస్మికంగా సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. క్వింటాల్ పత్తికి 7 వేల 521 రూపాయలు మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, రైతులు పత్తిని సి.సి.ఐ. వద్దకు తీసుకువచ్చే సమయంలో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. 9 శాతం తేమ ఉన్నట్లయితే క్వింటాల్కు 7 వేల 445 రూపాయలు, 10 శాతం ఉంటే 7 వేల 370 రూపాయలు, 11 శాతం ఉంటే 7 వేల 295 రూపాయలు, 12 శాతం ఉన్నట్లయితే 2 వేల 220 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు తాము పండించిన పత్తిని 8 శాతం తేమ మించకుండా నాణ్యతా ప్రమాణాల ప్రకారం పత్తి తీసుకువచ్చిన మద్దతు పొందాలని తెలిపారు. సి.సి.ఐ. కేంద్రాలలో నిల్వ ఉన్న పత్తి గింజలను త్వరితగతిన తరలించేందుకు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తిని విక్రయించేందుకు సి.సి.ఐ.కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ ఇతర మౌళిక సదుపాయాలు కల్పించాలని, దళారులను నమ్మి మోసపోకుండా సి.సి.ఐ. కేంద్రాలలో పత్తిని విక్రయించి లబ్ది పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, సి.సి.ఐ. నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి సంపద సమకూర్చే శ్రామిక లోకం ను బడ్జెట్ నిరాశపరిచింది.
-ఏ.ఐ.సి.టి.యు. నిరసన

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ):ఎ.ఐ.సి.టీ.యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం మియాపూర్ డివిజన్ లో దీప్తి శ్రీనగర్ వెళ్లే కూడలిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఎ.ఐ.సి.టీ.యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్ర దానయ్య మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్మిక ప్రజా వ్యతిరేకంగా ఉందని ప్రైవేటీకరణకు ఊతమిచ్చేలా విదేశీ కంపెనీలకు పెంచే విధంగా బడ్జెట్ ఉన్నదని,ఆదాయం పెరగాలంటే కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని,రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ. 26వేల కనీస వేతనం గురించి బడ్జెట్లో లేకపోవడం దుర్మార్గం అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్న 60 శాతం జనాభా రైతులకు కార్మికులకు ఉపయోగ లేని బడ్జెట్,ఇది ముమ్మాటికి కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఆదాయం పెంచకుండా,నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపకుండా,ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడకుండా, మరి ఏ విధంగా ఉందంటే జరగబోయే ఎన్నికలు దృష్ట్యా ఢిల్లీ,బీహార్ లాంటి రాష్ట్రాల్లో ఉన్న ఉద్యోగుల ఓట్ల కోసమే దృష్టి పెట్టుకుని 12 లక్షల లోపు వారికి ఇన్కమ్ టాక్స్ రద్దు అనే నిర్ణయాన్ని తీసుకున్నారని,దీనివల్ల ఒరిగేది ఏమీ లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక,పేద ప్రజల అనుకూలంగా బడ్జెట్ను రూపొందించాలని,లేనిపక్షంలో కార్మిక,ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను సంపదను సృష్టించే కార్మికులను మోసం చేస్తే, తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ప్రజా సంఘాల నాయకులు కార్మికుల,పేద ప్రజలపక్షాన డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి (యు పి ఎన్ యం) రాష్ట్ర అధ్యక్షులు మైదం శెట్టి రమేష్,ఏఐఎఫ్డి డబ్ల్యు మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి,ఏఐఎఫ్డి వై రాష్ట్ర నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్ ఎ ఐ సి టి యు గ్రేటర్ హైదరాబాద్ నాయకులు జి శివాని,బి కే నారాయణ,కోడిపాక రాజు,దేవేందర్,రాజు,రాములు, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ లో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ ర్యాలీ.
ఈ కార్యక్రమానికి కుల సంఘాలు,ప్రజా సంఘాల మద్దతు.

జవహర్ నగర్,05:(వార్తా ప్రభ)వేల గొంతులు,లక్ష డప్పుల కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ ఆధ్వర్యంలో జవహర్ నగర్ బాలాజీ నగర్ లోపెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యం ఆర్ పి యస్ నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,మహిళా సంఘాలు,ప్రజా ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.షెడ్యూల్ కులాలకోటను కులాలవారీగా వర్గీకరించడానికి ఎస్సి వర్గీకరణ పోరాటం 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నాడని అన్నారు.షెడ్యూల్ కులాల కోటలో ఉద్యోగాలు అవకాశాలు సమన్యాయం కోసం షెడ్యూల్ కులాల దమాషా ప్రకారం అందరికీ అందాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించిన విషయం గుర్తు చేశారుమాదిగలకు అన్యాయం జరుగుతుందని ఎస్సీ వర్గీకరణ అంశం సామాజికంగాను రాజకీయంగాను కూడా నలిగిపోయిందని గుర్తు చేశారు.భారత రాజ్యాంగం సామాజికమైన గౌరవాన్ని కల్పించడానికి విద్యా ఉద్యోగం సంక్షేమం రాజకీయరంగం లో సమానమైన వాటా అవసరమని భావించిన రాజ్యాంగ నిర్మాతలు అవకాశం కల్పించేందుకు రిజర్వేషన్లను ఏర్పరిచారు.ఈ అవకాశాల కోసం అందరికీ సమానంగా అందాలని ప్రధానంగా మందకృష్ణ మాదిగ డిమాండ్ చేస్తూ 59 కులాలకు దమాషా ప్రకారం పంచి పెట్టాలన్నది ఎస్సీ వర్గీకరణ అంశం అని అన్నారు.రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఉభయసభలు పచ్చ జెండా ఉపాయి. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నాలుగు సిఫారసులు చేసింది. దీంతో మూడు దశాబ్దాలుగా వర్గీకరణ కోసం చూస్తున్న వారికి లబ్ధి చేకూరతదని అన్నారు.క్రిమిలేయర్ సిపారస్ ను తిరస్కరించింది. మంత్రిమండలి ఆమోదించిన అనంతరం సంబంధిత నివేదికను మంగళవారం శాసనసభ శాసన మండలి లో ప్రవేశపెట్టింది. రెండు చోట్ల నివేదికను ఆమోదం లభించింది.సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల ప్రజలు అందరూ కలిసి లక్ష డప్పులు వెయ్యి గొంతుకలో భాగంగా బాలాజీ నగర్ లో వర్గీకరణకు మద్దతుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు కుతాడి శ్రీనివాస్ ఎరుకల,మేకల కావ్య యాదవ్ మాజీ మేయర్,శంకర్ గౌడ్,చైతన్య మహిళా సంఘం ఆలూరి సావిత్రి, పి డి ఎం కుమార్,ప్రజా కళామండలి రాష్ట్ర అధ్యక్షులు జాన్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్సింగ్ రావు జిట్ట శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పలు సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపగా అన్ని బస్తీల్లో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.ఈ కార్యక్రమానికి సహకరించిన అన్ని కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు అదేవిధంగా జవహర్ నగర్ ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాప్రా మండల ఇన్చార్జి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ పేరుపేరునా ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలి
హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ ఫిబ్రవరి 5 (వార్తాప్రభ)ఫిబ్రవరి 10 వ తేది నుండి జిల్లాలో నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ(నట్టల నివారణ) కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖలన్ని సమిష్టి గా విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 10తేదీన నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. 1 సంవత్సర%శీ% నుండి 19 సంవత్సరం లోపు వయసు పిల్లలు 2,36,488 మంది ఉన్నారని వీరందరికి అంగన్ వాడి కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలను భోజన అనంతరం ఇవ్వడం జరుగుతుందన్నారు. నులి పురుగుల వలన పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధి జరుగకపోవడం, నీరసంగా ఉండటం రక్త హీనతతో చదువు పై శ్రద్ధ చూపించలేక పోతారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ అధికారి, అన్ని సంక్షేమ శాఖల, విద్యా సంస్థల అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రజలకు నులి పురుగులు ఎలా వ్యాపిస్తాయి ఆరోగ్యం పై వాటి ప్రభావం, రక్త హీనత, మాత్రలు వేసే విధానం, తల్లి దండ్రులకు ఏఎన్ఎం లు, ఆశాలు అవగాహన కలిగించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలు తప్పనిసరిగా తమ పరిధిలోని పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రలు ఇప్పించాలన్నారు. ఒక వేళ ఆ రోజు ఏదైనా కారణాలతో వేయలేక పోయిన వారికి ఫిబ్రవరి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలన్నారు. నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలను వేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద సంబంధిత మెడికల్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ ఉండే విధంగా చూసుకోవాలని ఉన్నారు. అవసరమైతే అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం .అప్పయ్య మాట్లాడుతూ మైక్రో యాక్షన్ ప్లాన్ ను వివరించారు. 1 సంవత్సరంనుండి 2 సంవత్సరం వరకు సగం మాత్రా, 2 నుండి 19 సంవత్సరం ల వారికి పూర్తి మాత్రా ఇవ్వడం జరుగుతుందని ఇది నమిలి మింగాలని కోరడం జరిగింది. ఈ మాత్రల వలన ఎలాంటి ఇబ్బంది ఉండదని, ప్రోగ్రాం అధికారులు వారికి కేటాయించిన పిహెచ్సిలలో పర్యవేక్షిస్తారన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో విద్యాలత, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మెప్మా డీఎంసీ రజిత రాణి,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి

ఆదిలాబాద్ ఫిబ్రవరి 05 (వార్తాప్రభ)విద్యార్థులు చిన్ననాటి నుండే పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం ద్వారా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.బుధవారం నాడు ఆదిలాబాద్ లోని బాలికల ఉన్నత పాఠశాలలో నేషనల్ బుక్ ట్రస్ట్ వారు పుస్తక పరిక్రమ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంచార పుస్తక ప్రదర్శన వాహనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పిల్లలు పుస్తక ప్రదర్శన లోని పుస్తకాలు చదవడం తో పాటు, అమ్మా నాన్న లు ఖర్చుల కొరకు ఇచ్చే డబ్బులను పొదుపు చేసి పుస్తకాలు కొనుగోలు చేసి ఇంటివద్ద చదివే అలవాటు చేసుకోవాలని అన్నారు.తాను కూడా పుస్తకాలు చదవడం ద్వారానే ఈ స్థాయికి వచ్చానని విద్యార్థులకు తెలిపారు.సంచార పుస్తక ప్రదర్శన వాహనం జిల్లాలో నాలుగు రోజులు వివిధ పాఠశాలలను సందర్శిస్తుందని, దీనిని ఆయా పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకొనే విధంగా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఇదే సందర్భంలో బాలికల ఉన్నత పాఠశాలలో పుస్తకమిత్ర సంస్థ అందించిన రూ.40000 ల విలువగల పుస్తకాలతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు.పిల్లల్లో సృజనాత్మక రచన పెంపొందించడానికి నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు కథా రచనపై అవగాహన కార్యక్రమాన్ని రిసోర్స్ పర్సన్ అశోక్,దేవ్ రావు లు నిర్వహించారు.పిల్లలచే కథలు రాయించారు.ఇంకను విద్యార్థులకు పుస్తక పఠనం అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖాధికారి టి.ప్రణీత, మండల విద్యాధికారి సోమయ్య, ప్రధానోపాధ్యాయులు కె.రమేష్ రెడ్డి,నేషనల్ బుక్ ట్రస్ట్ సమన్వయ కర్తలు అశోక్,దేవ్ రావు,సెక్టోరల్ అధికారి సుజాత్ ఖాన్,పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

అభిమాన నాయకునికి అభినందనల వెల్లువ..

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించిన సందర్భంగా బుధవారం పేటబషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు ఎమ్మెల్యే కి సన్మానము చేసి, అభినందనలు తెలిపారు.

ప్రజా సంక్షేమం ప్రజా అభివృద్ధే ధ్యేయం - ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈనెల 15వ తేది నుండి 18వ తేదీ వరకు మెట్కాన్ గూడా గాజులరామారంలో జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను, తదితర కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను అందజేశారు.

కొలన్ హనుమంత్ రెడ్డిని మర్యాదపూర్వక కలిసిన గంధం సాయి లీల

నిజాంపేట్ ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ మహిళా జనరల్ సెక్రటరీ గా గంధం సాయి లీల ని నియమించిన సందర్భంగా బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మధ్యదాపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంత్ రెడ్డి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరవింద్ ,కోలన్ జీవం రెడ్డి, రాజి రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ):బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు, హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో గల హుడా కేఫ్ చౌరస్తా లో డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ రమణయ్య అధ్యక్షతన భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మోడీ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బిజేపీ నాయకులు మహేష్ యాదవ్ , దేవానంద్ యాదవ్,ఆళ్ల వరప్రసాద్ రవి గౌడ్,సత్యనారాయణ రాజు,పవన్ కుమార్,జగదీశ్వర్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్,రామచంద్ర యాదవ్,సుబ్బారెడ్డి,శ్రీనివాసులు యాదవ్,రాజు ముదిరాజ్,మహిళ మోర్చా నాయకురాలు,బీజేవైఎం నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

ఎడిటోరియల్

ఉచిత బస్సు ... ఖజానాకు ఆరు వేల కోట్లు ఖర్చు

ఏపీలో సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఉన్నా కూడా ఆచరణలో మాత్రం అడుగులు ముందుకు పడడం లేదు. దానికి కారణం ఆర్థికంగా ఉన్న ఇబ్బందులే. ఖజానా వట్టిపోయిన నేపథ్యం ఉంది. గట్టిగా చెప్పాలీ అంటే దైనందిన ఖర్చుల కోసమే ఇబ్బందులు పడే నేపథ్యం ఉంది. దాంతో భారీ పథకాలను కనుక ఒకసారి ప్రారంభిస్తే వాటిని ఆపకుండా నిరంతరాయంగా కోనసాగించాలి. అందుకే పెద్ద బరువుని మోయగలమా లేదా అన్నది సర్కార్ ఒకటికి పదిసార్లు ఆలోచిస్తోంది. అలా చూస్తే కనుక ఉచిత బస్సు సదుపాయం మహిళలకు కల్పిస్తామని కూటమి పెద్దలు గత ఏడాది ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. కానీ దాని లెక్క తీస్తే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారమే అని తేలుతోంది. ఇక ఉచిత బస్సు విషయంలో అనేక డేట్లు ప్రకటించారు. మంత్రులు కూడా అదిగో ఇదిగో అన్నారు. చూడబోతే ఏకంగా ఎనిమిది నెలల కాలం గడచిపోయింది. మొదట దసరా ఆ తరువాత సంక్రాంతి అన్నారు ఇపుడు ఉగాదీ అని అంటున్నారు. ఉగాది పండుగ కూడా ఎంతో దూరం లేదు. మార్చి 30న ఉగాది పండుగ ఉంది. అంటే గట్టిగా యాభై రోజులు అన్న మాట. మరి ఈసారి రయ్ రయ్ మంటూ ఉచిత బస్సు ఏపీ రోడ్ల మీద తిరిగుతుందా అంటే ఇంకా ఆలోచించాల్సిందే అని అంటున్నారు. ఎందుకంటే ఈ ఉచిత బస్సు ఏపీకి కొత్తది కానీ కర్ణాటక తెలంగాణాలలో అమలు చేస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాలలో కూడా ఏపీకి చెందిన ఆర్టీసీ అధికారులు మంత్రుల బృందం కూడా పర్యటించి ఈ పథకం గురించి అక్కడ అమలు తీరు సాదక బాధకాలను తెలుసుకున్నారు. ఇక హోం శాఖ, రవాణాశాఖ, మహిళ శిశు సంక్షేమశాఖకు చెందిన మంత్రులతో కూడిన కమిటీ తెలంగాణా కర్ణాటకలలో పర్యటించింది. ఆ తరువాత మంత్రుల కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పలు కీలకమైన అంశాలు ఉన్నాయని అంటున్నారు. ఆయా రాష్ట్రాలలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం ఉంది. దాంతో చాలా చోట్ల పురుషులకు సీటు కూడా దొరకడం లేదు, అనేక రూట్లలో ఇదే పరిస్థితి ఉందని అంటున్నారు. అదే విధంగా అంతర్రాష్ట్ర సర్వీసులకు మాత్రమే ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తున్నారు. అంటే పొరుగు రాష్ట్రాల సరిహద్దుల దాకా నడిపి అక్కడితో ఉచిత బస్సుని ఆపేస్తున్నారు. అలా కొన్ని సర్వీసులకు మాత్రమే ఉచిత బస్సు పథకాన్ని పరిమితం చేశారు అని అంటున్నారు.ఇక అసలు విషయానికి వస్తే మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల ఆయా రాష్ట్రాలలో ఖజానా మీద పెను భారమే పడింది నివేదికలో ప్రస్తావించారు. దాంతో తప్పనిసరిగా ఆర్టీసీ చార్జీల ధరలను పెంచారు. దాని వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందిగా మారిందని ఆ నివేదికలో ప్రస్తావించారు. ఉచిత బస్సుల కారణంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించలేదని తెలంగాణాలో ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చారు అని అంటున్నారు. అంతే కాదు ఆ రెండు రాష్ట్రాలలో ఆటో కార్మికుల నుంచి కూడా ప్రభుత్వాలకు నిరసనలు వినిపిస్తున్నాయని అంటున్నారు. దీంతో ఏపీలో ఉచిత బస్సు సేవలను అందించాలీ అంటే ఎక్కువ బస్సులను కొనుగోలు చేయడం అలాగే అదనపు సిబ్బందిని నియమించడం ద్వారానే పొరుగు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు ద్వారా ఏర్పడిన లోపాలను అధిగమించగలమని మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదికలో సూచించింది. ఇలా అనేక సమస్యలు ఈ ఉచిత బస్సు పథకం అమలులో ఉన్నాయని అంటున్నారు. వీటిని అధిగమించాలి అంటే ప్రభుత్వం నెలకు ఉచిత బస్సు పథకానికి ఏకంగా నాలుగు నుంచి అయిదు వందల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని లెక్క తేలింది. అంటే ఏడాదికి అక్షరాలా ఆరు వందల కోట్లు అని అంటున్నారు. మరి ఇపుడున్న ఆర్థిక పరిస్థితులలో ఇంత పెద్ద మొత్తం కూటమి ప్రభుత్వం ఖర్చు చేయగలదా అన్నదే చర్చగా ఉంది. ఉగాదికి ఉచిత బస్సు అమలు అవుతుందా అంటే వేచి చూడాల్సి ఉంది.

టిడిపి సోషల్ మీడియా కార్యకర్తకు అభినందన లేఖలను

అందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట ఫిబ్రవరి 5 (వార్తప్రభ)మన టిడిపి యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ కంటెంట్ ను మరియు కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి జగ్గయ్యపేట నియోజకవర్గంలో టాప్ పెర్ఫార్మర్ గా నిలిచిన కార్యకర్త జగ్గయ్యపేట పట్టణం, 14 వ వార్డు విలియంపేట కు చెందిన మారేపల్లి శాంతబాబు కు తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పంపిన అభినందన లేఖను, జెండాను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మారేపల్లి భాష, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

తక్షణ కర్తవ్యం!

మాతృభాష శ్వాసగా
సదా అదే ధ్యాసగా
ఉండాలి! తెలుగోడా!
తెలుగు తల్లి పుత్రుడా!
తెలుగు వృద్ధి ధ్యేయంగా
దాని కీర్తి ప్రాణంగా
బ్రతకాలోయ్! ఓ రేడా!
చాటాలోయ్! వాడవాడా!
దేశభాషలందు ఘనము
తెలుగు భాష నిజము!నిజము!
చూడు చూడు రాయల నాటి
ఘన గత తెలుగు వైభవము
మాతృభాష పరిరక్షణ
మన బాధ్యత కావాలోయ్!
ఇక పూనుకో! తక్షణ

కర్తవ్యమిక నీదేనోయ్!

గద్వాల సోమన్న
9966414580

కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో పాటు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సహచర ఎంపీలతో కలిసి బుధవారం డిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ ను మంత్రి నారా లోకేష్ శాలువాతో సత్కరించటంతో పాటు శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహా ప్రతిమను బహుకరించారు. అనంతరం కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ మంత్రి నారా లోకేష్, ఎంపిలతో రాష్ట్ర ప్రగతిని వేగవంతం చేయడానికి సంబంధించిన అనేక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గత పాలకుల అనాలోచిత విధానాలతో లక్షల కోట్ల అప్పుల్లో మునిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అండగా ఉంటూ రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నందుకు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయులు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర భారీ పరిశ్రమ, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపి గంటి హరీష్ మాధుర్, ఎంపి బస్తిపాటి నాగరాజు, బిజెపి ఎంపి సీఎం రమేష్, రాజ్యసభ ఎంపి సానా సతీష్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ నిధులతో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కు దారపనేని, బైరెడ్డి కృతజ్ఞతలు

కనిగిరి ఫిబ్రవరి 5 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని దారపనేని క్యాంపు కార్యాలయంలో బుధవారం పత్రిక విలేకరుల సమావేశంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. 2018, 19 ఆర్థిక సంవత్సరంలో తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీకి రోడ్లకు సంబంధించి 93 లక్షలు ఉపాధి హామీ విధులతో మంజూరు చేశారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారటంతో ఆ రోడ్ల నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయినాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రతిపాదనలతో పామూరు ఏఇ, కనిగిరి డిఇ, కందుకూరు ఇఇ ఒంగోలు ఎస్ సి డ్వామ పిడి ప్రతిపాదనలతో ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరిగినది. దీనిపైన తూర్పు కోడిగుడ్లపాడు టు బొందల్ రోడ్డు, 20 లక్షలు, తూర్పు కోడిగుడ్లపాడు వరవరోడ్డు టు వయా కుమారస్వామి ఇంటి మీదుగా ఎన్జీవో కాలనీకి 73 లక్షల 30 వేలు నిధులతో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపగా ఎం జి ఎన్ ఆర్ ఇ జీ ఎస్ రూరల్ డెవలప్ మెంట్ అదనపు

కమిషనర్ ఎం శివప్రసాద్ ని కలిసి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రతిపాదనలు అందజేశారు. స్పందించిన ఆయన త్వరలో అనుమతులు ఇస్తానని హామీ ఇచ్చినట్లు దారపనేని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య,తూర్పు కోడిగుడ్లపాడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య సుబ్బయ్య, పోకా నాయుడు బాబు, యరసింగ్ రాయుడు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి పని భారం తగ్గించాలి.

యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్ధి రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం.

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) నగరంలోని పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచి కార్మికులు ఎదుర్కొంటున్న పని భారాన్ని తగ్గించాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్ధి రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం డిమాండ్ చేశారు. బుధవారం తెల్లవారుజామున సత్యనారాయణపురం 33వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగులో వారు పాల్గొని మాట్లాడారు. నగరంలో పారిశుధ్య కార్మికుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, తక్షణం కార్మికుల సంఖ్యను పెంచి వారు ఎదుర్కొంటున్న పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు నగరంలో చెత్త సేకరణ రోజురోజుకు ఎక్కువగా ఉంటున్నదని, అపార్ట్మెంట్ల సంఖ్య కూడా రోజురోజుకు పెరిగిపోతున్నదని అన్నారు. నూతనంగా కార్మికుల సంఖ్యను పెంచకపోవటంతో పెరుగుతున్న నగర విస్తరణకు ప్రస్తుతం పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సరిపోవటం లేదని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను పెంచి పని భారం తగ్గించాల్సిన అధికారులు, కిలోమీటర్ల లెక్కలు చెప్పి వెట్టి చాకిరి చేయించాలని చూస్తున్నారని అన్నారు. కొన్ని డివిజన్లలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య చాలక సానిటరీ ఇన్స్పెక్టర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

- చలనాలు పెండింగ్ లో ఉన్న(90 రోజులు దాటిన) వాహనాలను సీజ్ చేసిన పోలీసులు
- మార్చి ఒకటి నుండి నూతన మోటార్ వాహన చట్టం అమలు (పెరిగిన ఫైన్లు)
- హెల్మెట్ లేని ద్విచక్ర వాహనాల చోదకుపై నిబంధనలు కఠినతరం చేయనున్న పోలీసులు

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ నగరములో ద్విచక్ర వాహన దారులు శిరస్త్రాణం ధరించకపోవటం పై ఆంధ్రప్రదేశ్ అత్యున్నత న్యాయస్థానం వారు గమనించుట మరియు రోడ్డు ప్రమాదములు పెరిగి మృతులు సంఖ్య పెరగటం పై ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు కొన్ని సూచనలు చేయుచూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా వాహనము నడుపునపుడు శిరస్త్రాణం పెట్టుకోవాలని, ఎవరైతే వాహనదారులు ఉల్లంఘనకు పాల్పడతారో అట్టి వాహన దారునికి అధికముగా జరిమానా విధించాలని , 90 రోజులు లోపల జరిమానా కట్టని వారి వాహనములు సీజ్ చేయాలని మరియు తరచూ మోటారు వాహన చట్టము ఉల్లంఘించిన వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేయుచూ రవాణా శాఖ వారికి ప్రతిపాదన పంపాలని సి పి ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి ఎస్. వి. రాజ శేఖర్ బాబు, ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమీషనర్ సూచన మేరకు నగర ట్రాఫిక్ విభాగము మరియు శాంతి భద్రత విభాగముల వారు నగరములో మరియు జిల్లాలో సదరు సూచనలపై అవగాహన కల్పిస్తూ ది గతేడాది డిసెంబర్ 19 నుండి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించుట వలన వారి విలువైన ప్రాణములు కాపాడుకోవాలని విన్నవించుచూ, అవగాహన కల్పిస్తూ జరిమానాలు విధిసున్నారు. చాలామంది ద్విచక్ర వాహనదారులు గౌరవ హై కోర్టు సూచనలు గౌరవించి శిరస్త్రాణం ధరించి వాహనము నడుపుచున్నారు. కాని అత్యధిక వాహనదారులు పోలీసు వారు మోటారు వాహన చట్టం ఉల్లంఘనలపై విధించిన ఈ-చలానా జరిమానాలు కట్టకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుట మరియు కొంత అవగాహన లేకపోవడం వలన కూడా చాలా ఈ చలాన్లు పెండింగ్ వున్నాయి. పోలీసు కమీషనర్ ఆదేశాల ప్రకారం ఈ నెల 3- 4- వతేదీలలో జరిమానా విధించినా 90 రోజుల పైన జరిమానా కట్టకుండా వున్న వాహనములను తనిఖీ చేసి 141 వాహనములను సీజ్ చేశారు. వారు వారి వాహనముపై ఉన్న జరిమానాలు కట్టిన వెంటనే వారి వాహనములను విడుదల చేస్తున్నారు. కావున యన్.టి.ఆర్ జిల్లా మరియు విజయవాడ నగరంలోని వాహనదారులు వారి వాహనములపై వున్న 90 రోజులు దాటి వున్న ఈ చలాన్ లను వెంటనే ఈ పరివాహన యాప్ ద్వారా గాని, మీ సేవలో గాని వెంటనే జరిమానా కట్టి పెండింగ్ లో లేకుండా చూసుకోవలసిందిగా కోరడమైనది. మార్చి1-2025 నుండి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం నూతన మోటారు వాహన చట్ట నిభంధనల ప్రకారం మోటారు వాహన చట్ట ఉల్లంఘనలపై పెంచిన జరిమానాలు విధిస్తారు. ప్రస్తుతం హేల్మ్ ట్ ఉల్లంఘన పై రూ.135/-లు వున్నా జరిమానా రూ.1,000/-లు విధించబడును. అంతేకాక డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనము నడిపినచో కొత్త చట్ట ప్రకారం రూ 10,000/- విధించబడును . ఇతర ఉల్లంఘనలు కూడా కొత్త మోటారు వాహన చట్టములో జరిమానాలు పెంచబడినవి అని తెలియచేయుచూ , ఈ విషయము వాహన దారులు గమనించి నిబంధనలు పాటించవలసినదిగా తెలియచేయుచున్నాము. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు అమలుపరుచుటలో మార్చి 1-2025 నుండి పోలీసు వారు కఠిన చర్యలు తీసుకుంటారని సి పి హెచ్చరించారు.

గిద్దలూరు శాఖ గ్రంధాలయమునకు స్టీల్ ర్యాక్ వితరణ

గిద్దలూరు, ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)లిగిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని శాఖ గ్రంథాలయంలో విజ్ఞాన పుస్తకాలను, వార్తా పత్రికలను, మాస పత్రికలను మరియు వివిధ రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అమర్చుటకు అవసరమైన స్టీల్ ర్యాక్ ను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారి కు బుధవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా దాత పిచ్చయ్య మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞానానికి ఆలయాలు. లిగ్రంథాలయాలకు క్రమం తప్పకుండా విద్యార్థులు, నగర ప్రజలు వచ్చి సమయాన్ని సద్వి నియోగపరుచుకోని విజ్ఞానాన్ని పొందాలన్నారు. విద్యార్థులు సెలవు దినాలల్లో గ్రంథాలయముకు వచ్చి అనేక కొత్త విషయాలను శోధించి తెలుసుకునేందుకు చక్కటి విజ్ఞాన భాండాగారం గ్రంథాలయమన్నారు.ఈ కార్యక్రమంలో యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు తిరుపతమ్మ, విశ్రాంత ఉపాధ్యాయులు బీరం.రామిరెడ్డి, పీరయ్య, పాఠకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి- జిల్లా కలెక్టర్

మచిలిపట్నం ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించి లబ్ధి చేకూర్చాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతిపై వైద్య ఆరోగ్య, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, మైనారిటీ సంక్షేమ శాఖలు, విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, మున్సిపాలిటీ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్లో జరిగిన కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై సమీక్షకు కొనసాగింపుగా ఈ సమావేశం నిర్వహించి పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అదేవిధంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు అనేక ఉపకారవేతనాలు (స్కాలర్షిప్‌లు) ఇస్తూ చేయూతను అందిస్తోందన్నారు. ఆయా పథకాలకు అర్హులను గుర్తించి వారికి లబ్ధి చేకూర్చాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, అదేవిధంగా విదేశీ విద్యను అభ్యసించే వారికి ఆర్థిక సాయం, విద్య కోసం అవసరమైన వారికి తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు అందించే పథకాలు, స్వయం ఉపాధి కోసం పీఎం ముద్రా యోజన రుణాలు వంటి ఎన్నో పథకాలు ఉన్నాయని, వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎస్ శర్మిష్ఠ, ఐసిడిఎస్ పిడి ఎం.ఎన్ రాణి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కామరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రవీంద్ర రెడ్డి, శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాలు అల్ట్రా టెక్ సిమెంట్ నందు డ్రైవర్లకు భద్రత పట్ల అవగాహన - యంవియన్ రాజు

జగ్గయ్యపేట ఫిబ్రవరి 5 (వార్తప్రభ)మండలం బూదవాడ గ్రామంలో గల అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారం నందు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షిత ప్రయాణం కోసం ప్రతి డ్రైవర్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాహనాల ట్రాఫిక్ రూల్స్ ని తప్పక పాటించాలని అన్నారు.లారీలకు,ట్రక్కులు,ట్యాంకర్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని కాగితాలు ఫోర్స్ లో ఉంచుకోవాలని మరియు ఇన్సూరెన్స్,పొలీషన్,ఫిట్నెస్ ని సైతం ఫోర్స్ లో ఉంచుకోవాలని ఆయన అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన అన్నారు.అతివేగంగా వాహనాలు నడప వద్దని,పరిమితికి మించి సరుకులను లోడింగ్ చేయవద్దని ఆయన అన్నారు.మైనర్లకు నడపడానికి వాహనాల ఇవ్వడం చట్ట రీత్యా నేరమని అన్నారు.కుటుంబ భాద్యతలలో భాగంగా సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతాను పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యంవిఐ కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ షేక్ ఆలాం,షరత్ చంద్ర, అల్ట్రా టెక్ సిమెంట్ యూనిట్ హెడ్ శివరాజు,అల్ట్రా టెక్ హెడ్ సౌరవ్ గంగూలీ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

రంగారెడ్డి ఫిబ్రవరి 5 (వార్తప్రభ)రాచకొండ కమిషనరేట్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్వోదయ నగర్ మంత్రాల చెరువులో ఒక వ్యక్తి చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు మీర్పేట్ గ్రామానికి చెందిన వెంకటేష్(50) గా గుర్తించారు. కుటుంబ కలహాల వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ కి తరలించి కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.

ఈట్ స్ట్రీట్ లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించండి

విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వేముల శ్యామల రోడ్, ఈట్ స్ట్రీట్, సింగ్ నగర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈట్ స్ట్రీట్ లో పారిశుద్ధ్య నిర్వహణ లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, ప్రజలు ఆహారం సేవించే ప్రదేశమైనందున ఎల్లప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించాలని, దానికనుగుణంగా అక్కడున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలిస్తూ, డిస్ ఇన్ఫెక్టంట్స్ వేసేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే సింగ్ నగర్ అన్న కాంటీన్ పరిశీలించారు. అక్కడ వచ్చిన ప్రజలతో మాట్లాడి స్వయంగా ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ పరిశుభ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, త్రాగునీరు, వాడుక నీరు నిరంతరాయంగా రావాలన్నారు. నోడల్ ఆఫీసర్లు అందరూ తమ తమ అన్న క్యాంటీన్లోని ప్రతిరోజు వీక్షించి ఎటువంటి లోపాలు ఉన్న వెంటనే సరి చేయాలని, ఎటువంటి రిపేర్లు ఉన్న వెంటనే మరమ్మతులు చేయించేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారాలను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జి మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిల పాపం జగన్ దే

● వైకాపా నేతలు ఫీజుపోరు జగన్ ఇంటి ముందు చేయాలి ● జంపాల సీతారామయ్య

ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 05 (వార్తా ప్రభ ప్రతినిధి):- ఫీజు బకాయిల పాపం జగన్మోహన్ రెడ్డి దేనని, వైసీపీ నేతలకు దమ్ముంటే ఫీజు పోరు కలెక్టరేట్ల ముందు కాకుండా జగన్ ఇంటి ముందు చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య సవాల్ విసిరారు. బుధవారం ఆయన ఇబ్రహీంపట్నంలో తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి రానంత వరకూ పిల్లల ఫీజులు నేరుగా కళాశాల అక్కౌంట్ కు జమయ్యే వని, అవి కాస్త వైఎస్ జగన్ తల్లుల ఖాతాల్లో వేయడం మరలా విత్ డ్రా చేసి కళాశాలకు కట్టించాడని దుయ్యబట్టారు. జగన్ హయాంలో ఐదేళ్లలో 2,832 కోట్లు ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు, వసతి దీవెన బకాయిలు రూ.989 కోట్లు ఇలా మొత్తం కలిపి 5,447 కోట్లు బకాయిలు పెట్టి విద్యార్థులను వారి తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురి చేయడం నిజం కాదా అని ప్రశ్నిం చారు. ప్రభుత్వ ఏర్పడిన తర్వాత విద్యాశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా లోకేష్ 8 నెలల్లో 8 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేసి విద్యార్థుల కుటుంబాల్లో ఆర్థిక మనోధైర్యం నింపారన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేసి అభినవ అంబేద్కర్ సిఎం.రేవంత్ రెడ్డి

ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి

కూకట్ పల్లి,ఫిబ్రవరి 5(వార్తాప్రభ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపి అభినవ అంబేద్కర్ గా పేరొందరని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అభివర్ణించారు. బుధవారం బాలానగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుజువు చెయ్యడం జరిగిందన్నారు. మాదిగ జాతి గత 30 సంవత్సరాలుగా కంటున్న కలలు నేడు సాకారం అయ్యిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరూ చేయని సాహసాన్ని చేసి అసెంబ్లీలో బిల్లును ప్రవేశ పెట్టడం ఆషామాషీ కాదని పేర్కొన్నారు. మాదిగ జాతి ప్రజల గుండెల్లో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవునిగా కొలుస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎంతగానో కృషి చేసిన మంద కృష్ణ మాదిగను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణతో ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మాదిగల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని యుగేందర్ రెడ్డి పేర్కొన్నారు.

వాహనశ్రేణిలోని డ్రైవర్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) ముఖ్యమంత్రి వాహనశ్రేణిలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తోన్న ఎండీ అమీన్ బాబు గుండెపోటుతో మరణించారు. అమీన్ బాబు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. సీఎం కాన్వాయ్‌లోని వాహనశ్రేణిలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలంగా అమీన్‌బాబు విధులు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున అమీన్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ప్రభుత్వ పరంగా అమీన్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు.

జిల్లా రిజిస్టర్ కార్యాలయం ఆవరణంలో చోరీ

3 లక్షల నగదు ఇతర విలువైన వస్తువులు చోరీ చేసిన దుండగులు

చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

మచిలిపట్నం ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) మచిలీపట్నం నాయుడుబడ్డీ సెంటర్ లో ఉన్న రిజిస్టర్ ఆఫీస్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన పార్టీ చలమలశెట్టి సుధాకర్ ఆగి ఉన్న కారు అద్దం పగలగొట్టి 3 లక్షల నగదును చోరీ చేసిన గుర్తు తెలియని దుండగులు. సేకరించిన వివరాల ప్రకారం హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న మచిలీపట్నం కు చెందిన చలమల శెట్టి సుధాకర్ ఇటీవల కాలంలో మచిలీపట్నంలో ఉన్న తన స్థలమును అమ్మదలిచినాడు. బుధవారం మచిలీపట్నం జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ఉండగా హైదరాబాదు నుంచి తన బంధువులతో మచిలీపట్నం రిజిస్టర్ కార్యాలయానికి వచ్చాడు. రిజిస్టర్ కార్యాలయంలో తన కారును పార్క్ చేసి రిజిస్ట్రేషన్ పనులు నిమిత్తం రిజిస్టర్ కార్యాలయం లోపల ఉన్నాడు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని తన కారు దగ్గరకు బంధువులతో వచ్చాడు. తన కారు వెనక డోర్ అద్దం పగలగొట్టి ఉండటంతో సందేహం వచ్చిన సుధాకర్ తన కారులో ఉన్న నగదును ఇతర విలువైన వస్తువులను తనిఖీ చేసుకున్నాడు. తన కారులో ఉన్న మూడు లక్షల రూపాయలు నగదు, లాప్టాప్ ఇతర విలువైన వస్తువులు లేకపోవటంతో చోరీ జరిగిందని గ్రహించి లబోదిబోయమన్నాడు. తన కారులో ఉన్న నగదు చోరీ కావడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మచిలీపట్నం ఎస్ఐ విచారణ చేపట్టి కేసు నమోదు చేశాడు. పోలీసు క్లూస్ టీం రంగంలోకి దిగి, ఫింగర్ ప్రింట్లు సేకరించారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు సత్వరమే పూర్తి చేయండి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) రెడ్ సర్కిల్ వద్ద జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సత్వరమే పూర్తి చేయాలి అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా రెడ్ సర్కిల్, మధురానగర్ గుణదల సెంటర్, గుణదల రైల్వే స్టేషన్, న్యూ రాజరాజేశ్వరి పేట, కొత్త వంతెన ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెడ్ సర్కిల్ వద్ద పర్యటించి, జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కొత్త లైన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఒక కోటి 99 లక్షల వ్యయంతో జరుగుతున్న యూజీడి కొత్త లైన్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. యు జి డి పనులు చేసేటప్పుడు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, నీరు పొంగి బయటకి రాకుండా చర్యలు తీసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. తదుపరి కొత్త వంతెన వద్ద పాడైపోయిన మాన్ హోల్ మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో మాన్ హోల్ ఎక్కడున్నా రోడ్ లెవెల్ కి సమానంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. తదుపరి రైల్వే, వివిధ శాఖల సమన్వయంతో రానున్న నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ప్రాంతాలైన మధుర నగర్, గుణదల సెంటర్, గుణదల రైల్వే స్టేషన్, కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణమునకు వివిధ తరఫున తీసుకోవాల్సిన చర్యలలో అధికారులు ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జి మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ 2025 పై అవగాహన సదస్సు

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లోకళాశాలలో బుధవారం కళాశాల మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో " బడ్జెట్ 2025: సెక్టార్ అనాలసిస్ అండ్ మార్కెటింగ్ రియాక్షన్స్ అనే ఇంటరాక్టివ్ సెషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత ఆర్థిక నిపుణుడు కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ సీ.ఏ. చిట్టాఅమర్ సుధీర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశంలో ఎంపికైనరంగాలు అయిన వ్యవసాయం, సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమలు (ఎమ్ ఎస్ ఎమ్ ఈ), బీమా రంగం, పట్టణ అభివృద్ధి,పన్నుల విధానం, అనుకూలతలు, ప్రణాళికాబద్ధమైన మరియు ప్రణాళికాబద్ధం కాని బడ్జెట్ అంశాలు గురించి వివరంగాచర్చించారు. విద్యార్థుల అనుమానాలకు సమాధానాలు ఇస్తూ, బడ్జెట్ ప్రభావాలు మార్కెట్పై ఎలా పడతాయనే విషయాన్నివివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి, కోశాధికారి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సరవణ కుమార్, విభాగాధిపతి డాక్టర్ఎస్. మణికంఠ, ఇతర అధ్యాపకులు, యం.బి.ఏ మొదటి మరియు రెండో సంవత్సరాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈఇంటరాక్టివ్ సెషన్ విద్యార్థులకు ఆర్థిక వ్యవస్థ మరియు మార్కెట్ ప్రభావాలపై అవగాహన కలిగించేలా జరిగింది. ఈసెషన్ విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించడంతో పాటు, భవిష్యత్ ఆర్థిక విధానాలను అర్థం చేసుకునే అవకాశాన్నికల్పించింది. కళాశాల మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం భవిష్యత్తులో కూడా ఇలాంటి సమగ్ర విశ్లేషణలతో మరిన్ని కార్యక్రమాలనునిర్వహించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొంది.

ఎమ్మార్పీఎస్ నాయకులకు డప్పు వితరణ

వజ్రకరూరు:ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) వజ్రకరూరు ఎమ్మార్పీఎస్ నాయకులకు టైలర్ లాలు సాబ్ డప్పు వితరణ చేశారు. మంద కృష్ణ మాదిగ తలపెట్టిన లక్షలడప్పులు - వేలగొంతులు హైదరాబాద్ లో నిర్వహిస్తున్న సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం మానవ హక్కుల నేత చాబాల. లాలూ డప్పులను కానుకగా అందించినట్లు వివరించారు. ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ తలపెట్టిన ఈ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు వివరించారు.

కె.వి.కె గరికపాడు ఆధ్వర్యంలో సర్ఫ్ మరియు ఫినాయిల్ తయారీపై శిక్షణ కార్యక్రమం

జగ్గయ్యపేట ఫిబ్రవరి 5 (వార్తప్రభ) గరికపాడు , కె.వి.కె ఆధ్వర్యంలో డా. ఆర్. ప్రభావతి శాస్త్రవేత్త, గృహ విజ్ఞాన శాస్త్ర విభాగంవారు , 2 రోజులపాటు సర్ఫ్ మరియు ఫినాయిల్ తయారీ పై శిక్షణ కార్యక్రమం ఎస్సి విస్తరణ సిబ్బందికి ఐ.సి.డి.యస్ ఆఫీస్, నందిగామ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. ఆర్. ప్రభావతి మాట్లాడుతూ. ఈ శిక్షణా కార్యక్రమం గృహిణులకు, యువతకు అదనపు ఆదాయం సమకూర్చుటలో దోహద పడుతుంది అని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలు ఉత్సాహంతో సర్ఫ్ మరియు ఫినాయిల్ తయారీలో పాల్గొని ఆనందించడం జరిగింది. ఈ ఉత్పత్తులను తమ ఇంట్లోనే తయారు చేసుకుని ఇంటి ఖర్చులు తగ్గించుకోవడమే కాకుండా కొంత ఉత్పత్తి అమ్ముట ద్వారా మరింత ఆదాయాన్ని అర్జించవచ్చు అని వ్యక్త పరచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐ సి డి.ఎస్.సి.డి.పి.ఓ.ఎ.సి.డి.పి.ఓ సూపర్వైజర్, డా. ఐ. వెంకట రెడ్డి విస్తరణ విభాగం, డా. ఎన్. రాజశేఖర్ సస్యరక్షణ, శాస్త్రవేత్త, డా.టీ. జస్వంత్ రెడ్డి, పశు వైద్య, శాస్త్రవేత్త పాల్గొని సర్టిఫికెట్స్ మరియు బ్రోచర్స్ పాల్గొన్న వారికి ఇవ్వడం జరిగింది.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మంది వ్యక్తులకు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం తెల్సిందే. ఈ నేపథ్యంలో బుధవారం 2వ మరియు 4వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 20 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 20 మందిలో ముగ్గురుకి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున మిగిలిన 17 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

ఏటూరులో పాలం పిలుస్తోంది కార్యక్రమం

చేజర్ల ఫిబ్రవరి 05 (వార్తాప్రభ) ఏటూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి శశిధర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలుకల వలన వరి పంట లో చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. దాని నివారణ కొరకు సామూహిక ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. దీనికి ప్రభుత్వం ఉచితంగా బ్రోమోడైలీన్ మందు ఇస్తుందని అది ఎలా పెట్టాలో డెమో చూపించారు. అలాగే రైతులు వేసిన పంటలన్నింటిని ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలి అని తెలిపారు. ధాన్యం అమ్ముకోవాలంటే తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సూర్యనారాయణ మరియు రైతులు పాల్గొన్నారు.

12 వ అంగన్వాడీ కేంద్రం లో ఈసిసి ఈ డే

పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 5(వార్త ప్రభ) ఎన్టీఆర్ డిస్టిక్ ఐసిడిఎస్ ప్రాజెక్టు చిల్లకల్లు సిడిపిఓ జె లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ కే ఉషారాణి ఆధ్వర్యంలో బుధవారం పెనుగంచిప్రోలు గ్రామంలోని 12వ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈడే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 3 నుంచి 6 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రం కి పంపించాలని, పిల్లలు ఎత్తు బరువులను తూచి తల్లులకు వాళ్ళ ఎదుగుదల గురించి చెప్పటం జరిగింది. అలాగే పోషణ లో భాగంగా తల్లులకు ఆకుకూరలు పంపిణీ చేయడం జరిగింది . ఇందులో భాగంగా ఈరోజు సామాజిక వేడుక ఎర్లీ రిజిస్ట్రేషన్ మరియు ప్రీస్కూల్ సంసిద్ధత వేడుకలు చేయటం జరిగింది . ఈ కార్యక్రమం పి పి ఎల్. 1.6.11.12. అంగన్వాడి కార్యకర్తలు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం సువర్చల, ఎం రాజలక్ష్మి, దామాల, వాణి,వై సునీత కుమారి. ప్రీస్కూల్ తల్లులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

చట్టపరిధిలో సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా రీసర్వే

సిసిఎల్ఎ ఛీఫ్ కమీషనర్ జయలక్ష్మి
విజయవంతగా రీసర్వే డిప్యూటీ తాహసీల్దార్ ల రాష్ట్ర స్థాయి శిక్షణ, సమీక్ష సదస్సు



విజయవాడ, ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)చట్టపరిధికి లోబడి సహజ న్యాయ సూత్రాలను అన్వయిస్తూ రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిసిఎల్ఎ ఛీఫ్ కమీషనర్ జి.జయలక్ష్మి స్పష్టం చేసారు. గతంలో జరిగిన తప్పిదాలను అధికమిస్తూ సజావుగా రీసర్వే వ్యవహారాలను పూర్తి చేయాలని సూచించారు. బుధవారం గుంటూరు నాగార్జునా విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రీసర్వే డిప్యూటీ తాహసీల్దార్ శిక్షణ, సమీక్ష కార్యక్రమానికి సిసిఎల్ఎ ఛీఫ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ రీసర్వే డిటిలకు విస్తృత అధికారాలు కల్పించటం జరిగిందని వాటిని సమస్యల పరిష్కారానికి వినియోగించాలన్నారు. కొందరు చేసిన తప్పిదాల వల్ల రెవిన్యూ రికార్డులలో నెలకొన్న లోపాలను అధికమించి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా స్పష్టమైన రికార్డుల రూపకల్పనకు మార్గం సుగమం చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రీసర్వే ప్రాజెక్టు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పనులు పూర్తి చేసి హక్కు దారుల మన్ననలలు పొందాలన్నారు. అధికారులు తమ పరిజ్ఞానాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించాలని, తాము ఇచ్చే ఉత్తర్వులలో స్పష్టత ఉండాలని అదేశించారు. తప్పులు చేసే వారిని ఉపేక్షించబోమని, కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల సంచాలకులు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి కీలకోపన్యాసం చేస్తూ రీసర్వే అధికారులు ప్రజలకు జవాబుదారిగా, రైతుల సంతృప్తే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న చట్టాలను అయా సమస్యల వారిగా అన్వయింపచేసుకుని న్యాయమైన ఉత్తర్వులు వెలువరించాలన్నారు. ప్రస్తుతం రీసర్వేకు తగిన సమయం ఇచ్చినందున ఎట్టి పరిస్థితులోనూ తప్పులకు అవకాశం ఉండకూడదన్నారు. రెవిన్యూ సదస్సులలో 2,80,000 ఫిర్యాధులు వచ్చాయని, యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేసి భవిష్యత్తులో ఈ సమస్యలు ఎదురు కాకుండా చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే అవసరమైన చర్యలు తీసుకుంటామని, వాటి పరిష్కారానికి అవసరమైతే చట్ట సవరణకు కూడా వెనుకాడబోమని అన్నారు. సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల అదనపు సంచాలకులు గోవిందరావు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం తరువాత అధునిక పరిజ్ఞానం వినియోగించి చేస్తున్న రీసర్వే విజయవంతం కావాలంటే ప్రతి ఒక్క అధికారి సమస్యలను లోతుగా అవగాహన చేసుకుని పరిష్కారం చూపాలని కోరారు. అందుబాటులో ఉన్న చట్టాలను అవగాహన చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రీసర్వే డిప్యూటీ తాహసీల్దార్ లు దాదాపు 550 మంది సదస్సుకు హాజరయ్యారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, కేంద్ర కార్యాలయం ఉప సంచాలకులు డిఎల్ బిఎల్ కుమార్, ప్రాంతీయ సంయిక్త సంచాలకులు కెజియా కుమారి, సహాయ సంచాలకులు ఎంవి రంగప్రసాద్, ప్రశాంతి, ఎవిఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి -పదోతరగతి మోడల్ పరీక్ష జయప్రదం చేయండి-(ఎస్ఎఫ్ఐ)

జగ్గయ్యపేట ఫిబ్రవరి 5 (వార్తప్రభ)ఎస్ఎఫ్ఐ ,యూటీఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న పదోతరగతి మోడల్ పరీక్ష జగ్గయ్యపేట పట్టణంలో ఉన్నా విశ్వభారతి డిగ్రీ కళాశాలలో పరీక్ష పేపర్ విడుదల చేశారు.స్థానిక జగ్గయ్యపేట పట్టణంలో ఉన్నా విశ్వభారతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జల్ల తిరుపతిరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపి నాయక్,ప్రణయ్ జాహిదా,చేతులు మీదగా మోడల్ పరీక్ష పేపర్ ను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయిక్,ప్రణయ్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం " ప్రజ్ఞా వికాసం పేరుతో మోడల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మేము నిర్వహిస్తున్న పరీక్షలో పదోతరగతి విద్యార్థులు పాల్గొవటం జరుగుతుందని,ఈ పరీక్షకు సంబంధించి పరీక్ష సమయం: మధ్యాహ్నం 2గం ఎఎ ల నుండి 3-30 ని?ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులలో పరీక్షలు భయాన్ని పోగొట్టి మనోధైర్యాన్ని నిలిపేందుకు ప్రముఖ విద్యావేత్త , కృష్ణా,గుంటూరు గ్యాడ్యుయేట్ ఎం.ఎల్.సి. శ్రీకె.ఎస్.లక్ష్మణరావు పర్యవేక్షణలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్),యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఎన్.టి.ఆర్.జిల్లా కమిటీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న పరీక్ష "ప్రజ్ఞావికాసం" 10వ తరగతి విద్యార్థులుకు ఉపయోగమని అన్నారు.ఈ పరీక్ష 10వ తరగతి సిలబస్ నుండి 100 మార్కులకు పరీక్ష ఉంటుందిని అన్నారు. ఈ పరీక్ష తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో ఉంటుందిని. సబ్జెక్ట్స్ వారీగా లెక్కలు -20 ,ఎన్ .ఎస్ - 10, పి .ఎస్ - 10 ,ఇంగ్లీషు -20 , తెలుగు -10 ,హింది 10 ,సోషల్ -20 మార్కులకు పేపరు తయారు చేస్తున్నామని అన్నారు.ఈ పరీక్ష 1 మార్కు ప్రశ్నాపద్ధతిలో ప్రశ్నలు , బబ్లింగ్ పద్ధతిలో ఓఎంర్ షీట్ జవాబు పత్రం ఉంటుంది. విద్యార్థులు ఈ ప్రజ్ఞావికాసం పరీక్షలలో పాల్గొన్న వారికి మంచి మార్కులకు నాంది కావాలని (యూ టి ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ) ఎన్.టి.ఆర్ జిల్లా కమిటీలు సంయుక్తంగా విజ్ఞప్తి చేస్తున్నాయిని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ జాహిద,విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

గుండెపోటును నివారించే చిన్న డ్రై ఫ్రూట్ ఇది..! రోజుకు ఒకటి తిన్నా బిపి, షుగర్ మీ కంట్రోల్‌లోనే..



కరోనా తర్వాత ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వివిధ చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా వివిధ రకాల డ్రై ఫ్రూట్స్‌ను ఎక్కువగా తింటున్నారు. వాటి పోషక ప్రాముఖ్యతను తెలుసుకుంటున్నారు. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభించడమే కాకుండా, శరీరంలోని వివిధ భాగాల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. అందుకే చాలా మంది డ్రై ఫ్రూట్స్ తినడానికి మొగ్గు చూపుతారు. డ్రైఫ్రూట్స్‌లో ఒకటైన వాల్‌నట్‌లను కూడా విస్తృతంగా ఉపయోగిస్తారు.. క్రమం తప్పకుండా వాల్‌నట్స్ తినడం వల్ల మీ గుండె ఆరోగ్యంపై గణనీయమైన సానుకూల ప్రభావం ఉంటుంది. దీనివల్ల గుండె సంబంధిత వ్యాధులు తగ్గుతాయని వైద్యులు చెబుతున్నారు. వాల్‌నట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి, రక్తపోటును నియంత్రిస్తాయి, వాపును తగ్గిస్తాయి, ఎండోథెలియల్ పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. లిపిడ్ జీవక్రియను మెరుగుపరుస్తాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.మీ ఆహారంలో వాల్‌నట్‌లను యాడ్ చేసుకోవడం వల్ల మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి సులభమైన మార్గం. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు గుండె జబ్బులకు ప్రధాన ప్రమాద కారకాల్లో ఒకటి. వాల్‌నట్స్ తినడం వల్ల (చెడు) కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. ఇది (మంచి) కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఈ రెండూ సరైన గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.అధిక రక్తపోటు గుండె జబ్బులకు మరొక సాధారణ ప్రమాద కారకం. వాల్‌నట్స్‌లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వాల్‌నట్‌లను క్రమం తప్పకుండా తినడం వల్ల మీ రక్తపోటు స్థాయిలను అదుపులో ఉంచుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శరీరంలో దీర్ఘకాలిక మంట గుండె జబ్బులతో సహా వివిధ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటుంది. వాల్‌నట్స్‌లో పాలీఫెనాల్స్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. క్రమం తప్పకుండా వాల్‌నట్స్ తినడం వల్ల శరీరంలో మంట తగ్గుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.రక్త నాళాల పనితీరును దెబ్బతీసే ఎండోథెలియల్ పనిచేయకపోవడం గుండె జబ్బులకు మరొక ప్రమాద కారకం. ఎండోథెలియం అనేది రక్త నాళాల లోపలి పొర. ఇది రక్త ప్రసరణ, రక్తపోటును నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. క్రమం తప్పకుండా వాల్‌నట్స్ తినడం వల్ల ఎండోథెలియల్ పనితీరు మెరుగుపడుతుంది. రక్తం గడ్డకట్టడం వల్ల గుండె జబ్బులు కూడా వస్తాయి. వాల్‌నట్స్‌లో అర్జినిన్ అనే సహజ సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి సహాయపడుతుంది. అర్జినైన్ రక్త నాళాలను సడలించడానికి కూడా సహాయపడుతుంది.

రోజూ పరగడుపున దాల్చిన చెక్క నీళ్లు తాగితే.. ఈ అద్భుత ప్రయోజనాలు మీ సొంతం..!

ప్రతి వంటింట్లో అందరికీ అందుబాటులో ఉండే దాల్చిన చెక్కతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా..? ఇది ఆహారం రుచిని పెంచడమే కాదు.. ఆరోగ్యపరంగా అద్భుతమైన ప్రయోజనాలు కలిగిస్తుంది. అయితే దాల్చిన చెక్క పొడి రూపంలోనే కాదు.. నీళ్లలో మరిగించి తాగడం వల్ల కూడా అంతే అద్భుతమైన ఆరోగ్యప్రయోజనాలు పొందవచ్చు అంటున్నారు నిపుణులు. అందుకే ఆయుర్వేద ఔషధాల్లో తప్పనిసరిగా వాడుతుంటారు. ఆయా లాభాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.రీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దీనికోసం పోషకమైన వాటిని ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో దాల్చిన చెక్క కూడా ఒకటి. దాల్చిన చెక్కలో తగినంత మొత్తంలో కాల్షియం, ఫైబర్, యాంటీవైరల్, యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి.

శ్రీవారి భక్తులకు సేవ చేస్తే శ్రీవారికి సేవ చేసినట్లే : టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు

నేను సేవకుడినే - ఛైర్మన్

తిరుమల ,ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)తిరుమల శ్రీవారి భక్తులకు సేవ చేస్తే శ్రీవారికి సేవ చేసినట్లేనని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలోని శ్రీవారి సేవా సదనము - 2 భవనంలో బుధవారం సాయంత్రం శ్రీవారి సేవకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, శ్రీవారి సేవ చేసే మహాభాగ్యం అందరికీ రాదని, సేవ చేసే అవకాశం వచ్చిన శ్రీవారి సేవకులకు ధన్యవాదాలు తెలిపారు. రథసప్తమి సందర్భంగా శ్రీవారి భక్తులకు విశేష సేవలు అందించిన సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విధి నిర్వహణలో ఎదైనా ఇబ్బందులు ఎదురైవుంటే మరచిపోయి సంతోషంగా సొంత గ్రామాలకు చేరుకోవాలని కోరారు. ఏడాదికి మూడు నాలుగు సార్లు తిరుమల వచ్చి శ్రీవారి దర్శనం దొరక్క అఖిలాండం వద్ద టెంకాయ కొట్టి వెళ్లిన రోజులు ఉన్నాయని, స్వామి వారి అనుగ్రహంతో టిటిడి ఛైర్మన్ గా భక్తులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. టిటిడి ఛైర్మన్ గా పదవి వచ్చినా తాను ఒక సేవకుడినేనని సేవకుల ముందు మాట్లాడారు. రథసప్తమి రోజున అహర్నిశలు శ్రమించి సేవలు అందించిన వారి ముందు మాట్లాడం చాలా సంతోషంగా ఉందంటూ ఆనంద భాష్పాలతో మాట్లాడారు. శ్రీవారి సేవ చేసే అవకాశం మరింత మందికి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం శ్రీవారి ఆలయంలో పనిచేసేందుకు డిప్ సిస్టమ్ బటన్ నొక్కి ఆన్ లైన్ లో 520 మందికి సేవ చేసేలా ఆటోమేటిక్ అలాట్మెంట్ చేశారు. శ్రీవారి సేవా సదన్ లో సమావేశం ముగిశాక టిటిడి ఛైర్మన్ ను ముఖ్య ప్రజా సంబంధాల అధికారి డా.టి.రవి శాలువాతో సన్మానించి, శ్రీవారి మొమెంటోను అందజేశారు. అంతకు ముందు శ్రీవారి సేవా సదన్ ప్రారంభం నుంచి నేటి వరకు శ్రీవారి సేవ పురోగతిని ఛైర్మన్ కు సీపీఆర్వో నివేదించారు. టిటిడి ఛైర్మన్ మాట్లాడటానికి ముందు రథసప్తమి రోజున భక్తులకు అందించిన సేవలను బెంగుళూరు, సిద్దిపేట, నల్గొండ, ప్రకాశం, లండన్ నుంచి వచ్చిన శ్రీవారి సేవకులు ఛైర్మన్ కు వివరించారు. బెంగళూరు నుండి వచ్చిన భక్తుడు మాట్లాడుతూ శ్రీవారి సేవ చేసే అవకాశం రావడం మహాభాగ్యం అని తెలిపారు. చక్రస్నానం చూడాలని ఎన్నో రోజుల కల అని ఈ అవకాశం రథసప్తమి రోజున వచ్చిందన్నారు. సిద్దిపేట నుంచి వచ్చిన సౌమ్య మాట్లాడుతూ, శ్రీవారి సేవ సందర్భంగా ఇక్కడ నేర్చుకున్న భక్తి, ఓర్పు, సేవను సొంత ఇంటికో, గ్రామానికో అన్వయించుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. తెర ముందు, వెనుక ఎందరో కృషి మూలంగా రథసప్తమి రోజున భక్తులకు ధైర్యంగా సేవలు అందించామన్నారు. లండన్ నుంచి వచ్చిన సేవకురాలు రీటా మాట్లాడుతూ, చివరి భక్తుడి వరకు స్వామి వారి దర్శనం, అన్నప్రసాదాలు, తాగునీరు అందించడం, పరిశుభ్రంగా టిటిడిలో చూశానన్నారు.

సిడిపిఓ లు, సూపర్వైజర్లు క్షేత్ర పర్యటనలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలి

కామారెడ్డి,ఫిబ్రవరి 05. **(వార్తా ప్రభ ప్రతినిధి)**బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీ భవన నిర్మాణాలు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీడీపీఓ లు, సూపర్వైజర్లు నెలలో కనీసం 20 అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని, కేంద్రాల్లో పారిశుధ్యం, నీటి సరఫరా, పౌష్టికాహారం, బాలామృతం, బియ్యం తదితర సరుకుల స్టాకు రిజిస్టర్ లను పరిశీలించాలని, కేంద్రాలకు వచ్చే పిల్లల హాజరు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కొత్తగా నిర్మించే అంగన్వాడీ భవనాలు నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను జిల్లా సంక్షేమ అధికారిని పరిశీలించాలని సూచించారు.శిధిలావస్థలో ఉన్న భవనాల్లో కేంద్రాలను నడుపాకూడదని తెలిపారు. జిల్లాలో అంగన్వాడీ లకు స్వంత భవనాలు ఉండి విద్యుత్ సరఫరా లేని వాటికి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమున్న కేంద్రాలకు విద్యుత్ సరఫరాకు మీటర్ లను సరఫరా చేయాలనీ విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్ ను ఆదేశించారు. విద్యుత్ శాఖ ఏఈఈ, సూపర్వైజర్ జాయింట్ తనిఖీ చేసి విద్యుత్ సరఫరా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు త్రాగునీటి సరఫరాకు మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వాలని తెలిపారు. వచ్చే వేసవి లోగా అన్ని కేంద్రాలకు నీటీ సరఫరా అయ్యే విధంగా చూడాలని మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సామ్ మామ్ పిల్లలపై శ్రద్ధ కనబరచాలని తెలిపారు. రిపోర్టింగ్ సరిగా నమోదు చేయాలనీ తెలిపారు.సూపర్వైజర్స్ పనితీరును, పర్యటనలను సిడీపీఓ లు పర్యవేక్షించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు పోషకాహారం సరఫరా లను తనిఖీ చేయాలని తెలిపారు. కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్య ఎక్కువ గా నమోదు చేయడం , పిల్లల హాజరు తక్కువగా ఉండడం గమనించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ ల పనితీరును మెరుగుపరచి పిల్లలు, బాలింతలు, గర్భిణీలు సంఖ్య పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని ఏ.ప్రమీల, టాస్క్ ఎస్ఈ శ్రావణ్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ లు దుర్గా ప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ రమేష్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, సిడీపీఓ లు, సూపర్వైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ నుండి వక్ఫ్ బోర్డు సంస్థలను సడలించండి

ప్రధాన ఎన్నికల అధికారికి వక్ఫ్ బోర్డ్ లేఖ
షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్

విజయవాడ : ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్నికల కోడ్ నుంచి వక్ఫ్ సంస్థలను సడలించాలని కోరుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వక్ఫ్ బోర్డ్ తరపున లేఖ రాసినట్లు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. వక్ఫ్ చట్టం, ప్రాపర్టీస్ లీజు రూల్స్ లోని వక్ఫ్ బోర్డ్ అధికారాల ప్రకారం వివిధ వక్ఫ్ సంస్థలకు ఆస్తులుగా వున్న వాటిని 3 సంవత్సరాల కాలానికి అత్యధిక టెండరర్కు లీజుకు ఇవ్వాలని అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్ వల్ల పలు చోట్ల వక్ఫ్ టెండర్ ప్రక్రియ నిలిచిపోయిందని అన్నారు. ఎన్నికల కోడ్ నుండి వక్ఫ్ సంస్థలను సడలించి, సాధారణ వార్షిక ప్రక్రియ అయిన టెండర్ ప్రక్రియ నిర్వహణకు అనుమతి ఇవ్వాలని వర్ఫ్ బోర్డు తరపున రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాసి ప్రతిపాదనలు పంపినట్టు ఆయన తెలిపారు. ప్రధాన ఎన్నికల అధికారి నుండి అనుమతి పొందిన వెంటనే టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.

అందుబాటులో గుండెపోటు ఔషధం

మడకశిర:ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) మడకశిర వైద్యవిధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలో గుండెపోటు నివారణకు అవసరమైన మందును అందుబాటులో ఉంచినట్లు బుధవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశిరేఖ ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా అత్యవసరమైన చికిత్సలో భాగంగా ఇచ్చే టెన్నేటి ప్లస్ - 40 గ్రాముల మందు విలువ 40 వేల రూపాయల ఈ మందును అన్ని సామాజిక ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలలో రోగులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

అంబేద్కర్ ఆశయాల మేరకే కాంగ్రెస్ పార్టీ... ఎస్సీ వర్గీకరణ

సంగారెడ్డి **:ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కులగణన చేసి, ఎస్సీ వర్గీకరణ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి అన్నారు. బుధవారం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు బీసీ కులగణన, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా అసెంబ్లీలో బిల్లు పాస్ అయినందున డీసీసీ నిర్మలాజగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్మలాజగ్గారెడ్డి మాట్లాడుతూ.... చరిత్రలో ఎప్పుడు ఏ పార్టీ చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసి కాంగ్రెస్ చరిత్ర సృష్టించిందన్నారు.

అసంఘటిత రంగ కార్మికులందరినీ ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించండి

- కోటి 50 లక్షల మందిని చేర్చాలని లక్ష్యం కాగా ఇప్పటికే 81 లక్షలు రిజిష్టర్
- ఇ-శ్రమ్ పోర్టల్ ఇంటిగ్రేషన్లో మొదటి స్థానంలో నిలిచిన ఎపి
- జిల్లాలు,శాఖలు వారిగా లక్ష్యాలు నిర్దేశించి నూరు శాతం రిజిష్టర్ చేయాలి
- జిల్లా కలక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీలు దృష్టి సారించాలి
- ఇ-శ్రమ్ ప్రయోజనాలపై పెద్దఎత్తున అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

అమరావతి,ఫిబ్రవరి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి):రాష్ట్రంలో అంసఘటిత రంగంలో పనిచేసే కార్మికులందరినీ ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు.ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఇ-శ్రమ్ పోర్టల్ కు సంబంధించి రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోటి 50 లక్షల మందిని ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలని లక్ష్యం కాగా ఇప్పటికే 81 లక్షల 52 వేల మందిని రిజిష్టర్ చేశారని మిగతా వారిని కూడా వేగవంతంగా రిజిష్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దేశంలో ఇ-శ్రమ్ పోర్టల్ ఇంటిగ్రేషన్ చేసిన రాష్ట్రాల్లో ఎపి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్ట్రేన్ కు జిల్లాల వారీగా,శాఖల వారీగా లక్ష్యాలు నిర్ధేశించాలని,జిల్లా కలక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీల సమావేశాలు నిర్వహించి త్వరితగతిని రిజిష్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంతేగాక ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ కావడం వల్ల కలిగే ప్రయోజనాలపై అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కార్మిక తదితర శాఖల అధికారులను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.దేశంలో అధిక శాతం మంది భవన నిర్మాణం వంటి అసంఘటిత రంగాల్లో పని చేస్తున్నారని వీరికి పిఎఫ్,ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ఉండవని అంతేగాక వృద్ధాప్యంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను అధికగమించేందుకు అలాంటి శ్రమ జీవుల భవిష్యత్ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకమే ఇ-శ్రమ్ పోర్టల్ అని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. కేవలం ఇన్యూరెన్స్ మాత్రమే కాకుండా వారి పిల్లలకు ఉచిత సైకిళు ,,పనిముట్లు,కుట్టు మిషన్లు వంటి ఇతర ఆర్థిక సహాయాలు ఈ పథకం కింద అందుకోవచ్చని తెలిపారు.కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 59 ఏళ్ల వయస్సున్న వ్యక్తులు అర్హులేనని చెప్పారు.ఇ-శ్రమ్ పోర్టల్‌లో చేరిన కార్మికులు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల వరకు బీమా ప్రయోజనం పొందుతారని బీమా కోసం ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.కార్మికుడు ప్రమాదంలో మరణిస్తే 2లక్షల రూ.ల బీమా లభిస్తుందని లేదా పూర్తిగా అంగవైకల్యం చెందితే పాక్షిక వైకల్యానికి రూ.1 లక్ష బీమా లభిస్తుందని సిఎస్ విజయానంద్ తెలిపారు.ఈసమావేశంలో రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇ-శ్రమ్ పోర్టల్ గురుంచి వివరిస్తూ అసంఘటిత రంగంలో పని చేసే అనగా వలస కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారు తదితరులంతా ఈపోర్టల్ రో రిజిష్టర్ కావచ్చని అన్నారు.నేడు 90 శాతం మంది కార్మికులు అసంఘటిత రంగంలోనే పనిచేస్తున్నారని చెప్పారు.జిల్లాలు,సెక్టార్ల వారీగా అసంఘటిత కార్మికుల డేటా అందుబాటులో ఉందని ఆడేటాను ఉపయోగించుకుని ఇ-శ్రమ్ పోర్టల్లో నమోదుకు చర్యలు తీసుకోవాలన చెప్పారు.ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడానికి, మొబైల్ నంబర్ ఆధార్ కార్డ్‌కి లింక్ చేసిన ఆధార్ కార్డు,నామినీ ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా పత్రం అవసరమని అన్నారు. ఈసమావేశంలో కార్మిక ఉపాధి కల్

పెన్షన్స్ రీ వెరిఫికేషన్ లో ప్రజానాయకుల జోక్యం తగదు..

● కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జడా నాగరాజు

గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు పెన్షన్ అందించాలని సంకల్పంతో నిర్వహిస్తున్న రీ వెరిఫికేషన్ లో ప్రజాప్రతినిధులు, రాజకీయ మధ్యవర్తుల జోక్యం చేసుకోకూడదని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జడా నాగరాజు అన్నారు. స్థానిక ధనియాల పేటలోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో నాగరాజు మీడియాతో మాట్లాడుతూ.. ముందుగా ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్గా ఎన్నికైన తెలుగుదేశం ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ కి గుడివాడ నియోజకవర్గ ప్రజలందరి తరపున అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దివ్యాంగుల పెన్షన్ల గురించి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో సుమారు రెండు లక్షల మంది కి పైగా అర్హత లేని వారు వికలాంగ పెన్షన్లు పొందుతున్నారని ఆరోపించారు. ఇందులో దివ్యాంగులకు సంబంధించి పెన్షన్లు ఉన్నాయన్నారు. అయితే ఇటీవల వచ్చిన కూటమి ప్రభుత్వం అర్హులు అయితే ఎవరైతే ఉన్నారో నిజమైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందాలని ఉద్దేశంతో కొన్ని నిర్ణయాలు చేశారు. ఇందులో భాగంగా రీ వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఇది చాలా మంచి పరిణామమని, దివ్యాంగుల కార్పొరేషన్ తరపున స్వాగతిస్తున్నట్లు నాగరాజు వ్యాఖ్యానించారు. ఇది చాలా మంచి కార్యక్రమం అని.. అయితే రాష్ట్రంలో కొన్నిచోట్ల ప్రజా నాయకుల ప్రోద్భలంతో అవినీతి జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ కూటమి ప్రభుత్వంలో అర్హులు ఎవరైతే ఉన్నారో వారందరికీ తప్పనిసరిగా పెన్షన్లు అందుతాయని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి తూట్లు పొడిచే విధంగా ఎవరు కూడా అవినీతికి పాల్పడవద్దని కోరారు. అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకునేలా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళతామని మజ్జాడ హెచ్చరించారు.

దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటు హర్షణీయం.. సూరే గాంధీ

గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ని ఏర్పాటు చేస్తూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల భారతీయ జనతా పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూర్య లక్ష్మీనారాయణ (గాంధీ) హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్న విశాఖపట్నం రైల్వే జోన్ ని గుంతకల్ డివిజన్ గుంటూరు డివిజన్ విజయవాడ డివిజన్ విశాఖపట్నం డివిజన్ ని కలుపుతూ విశాఖ వాల్తేర్ రైల్వే జోన్ గా నామకరణం చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకి గత ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తీసుకుని నిర్ణయం ఈ ప్రాంత అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎంతోమంది నిరుద్యోగ యువతకి ఉద్యోగం కల్పిస్తుందని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఇది మన రాష్ట్రానికి శుభసూచకమని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఒకసారి వాగ్దానం చేస్తే ఏ పరిస్థితుల్లో కూడా మాట తప్పని పార్టీ భారతీయ జనతా పార్టీ అని ప్రజలు గుర్తించాలని ఈ నియామకం పట్ల రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలకున్న విశ్వాసం మరింత రెట్టింపు అయిందని గాంధీ కొనియాడారు.

శ్రీ తిరుపతమ్మ కళ్యాణపు పీటలపై కూర్చునే వంశీకులు ఎంపిక

పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ వారి కళ్యాణం ఈ నెల 11 వ తేదీ రాత్రి 9-32 నిముషాలకు జరుగనుంది తరతరాలు గా వస్తున్న ఆచారం ప్రకారం శ్రీ తిరుపతమ్మ వంశీకులు కొల్లా వారు , శ్రీ గోపయ్యస్వామి వంశీకులు కాకాని వారు ఈ కళ్యాణ పీఠ లపై కూర్చుంటారు.ఈ పక్రి య బుధవారం ఉదయం 10-30 నిముషాల కు ఆలయ ఈ ఓ కార్యాలయం లో కార్యనిర్వాహణాధి, మరియు డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు సత్య నాగ కిశోర్ కుమార్,ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన, గోపి,మరియు సిబ్బంది సమక్షంలో లాటరీ ఎంపిక పక్రియ చేయగా కాకాని వంశీకులు 5 గురు నమోదు చేయగా సీరియల్ నెంబర్ 3, వారు కాకాని, వెంకట శ్రీనివాసరావు తండ్రి గోపాలకృష్ణ మూర్తి,పెనుగంచిప్రోలు వారు,మరియు కొల్లా వారి తరుపున కొల్లా వెంకట చంద్ర మౌళీ తండ్రి వెంకటేశ్వరరావు,పెనుగంచిప్రోలు వారు శ్రీ అమ్మ వారి హర్షిక కల్యాణమహోత్సవంలో పీఠ ల పై కూర్చోనుటకు ఎంపిక పక్రియ ద్వారా నిర్ణయించుట జరిగింది.

కాలతల ప్రకారం పని చేస్తే ఎక్కువ కూలి వస్తుంది-ఆర్ డి వా కె.చైతన్య

● కవులూరు లో ఉపాధి హామీ పథకం పనులు పరిశీలించిన ఆర్ డి వొ చైతన్య ● గడ్డమణుగు లో భూముల రీ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలన

జి.కొండూరు,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ఇచ్చిన కొలతల ప్రకారం పని చేస్తే కూలి రూ.300 ల వరకు వచ్చే అవకాశం ఉందని విజయవాడ ఆర్ డి వొ కావూరి చైతన్య అన్నారు. బుధవారం ఆయన మండలంలోని కవులూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులు పరిశీలిం చారు.పని చేస్తున్న కూలీలతో ఆర్డీవో స్వయంగా మాట్లాడారు.పని పరిధి ఎంతో తెలియజేసి పనులు చేయించా లని అధికారులకు సూచించారు. కూలీల మాస్టర్లను పరిశీలిం చారు. గ్రామ పరిధిలోని ఎస్ డబ్ల్యు పి సి షెడ్ ను పరిశీలించారు. తడి పొడి చెత్త ను వేరు చేసి కంపోస్టు ఎరువు తయారు చేయా లన్నారు.పంచాయతీరాజ్ శాఖ అధికా రులతో మాట్లాడి ఎస్ డబ్ల్యు పి సి షెడ్ కు వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో బి.వి. రామకృష్ణ నాయక్ ను ఆదేశించారు. అనంతరం గడ్డమణుగు గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఏ భూము లయితే సర్వే చేస్తున్నారు ఆ భూముల కు సంబంధించిన రైతులకు ముందుగా నే తెలియజేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.సకాలంలో రీ సర్వే టార్గెట్ ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆర్డీవో వెంట స్థానిక తహశీల్దార్ సిహెచ్. వెంకటేశ్వర్లు,ఎంపీడీవో బివి రామకృష్ణ నాయక్, మండల ఈవోపీఆర్ అండ్ ఆర్ డి కె. శ్రీనివాసరావు, ఏపీవో మాధవరెడ్డి, గ్రామ సర్పంచ్ కొండ మరియమ్మ, ఉపసర్పంచ్ బొర్రా నరేంద్ర రావు,వీఆర్వో లాజరు, ఇన్లావతు రామచంద్ర రావు, గడ్డమణుగు గ్రామం లో మండల సర్వేయర్ బసవరావు, వీఆర్వో ఎస్. పావని కుమారి,గ్రామ సచివాలయం సిబ్బంది,టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ నుంచి బయటపడొచ్చు..

● ప్రముఖ పేథాలజిస్ట్ డా॥ పాలడుగు నిశాలి

● రోటరీ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం..

గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పేథాలజిస్ట్, స్థానిక స్పెక్ట్రమ్ డయాగ్నస్టిక్స్ సెంటర్ అధినేత, రొటేరియన్ డాక్టర్ పాలడుగు నిశాలి విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో విషయాలను తెలియజేశారు. క్యాన్సర్ ను ముందుగా గుర్తించడం ద్వారా సరైన చికిత్స పొంది ఉపశమనం పొందవచ్చు అని తెలియపరిచారు. మంచి ఆహారపు అలవాట్లతోనూ, తగిన వ్యాయామంతోను య-వత ముందుకు వెళ్తే క్యాన్సర్ బారిన పడకుండా ఉండగలరని ఉద్బోధించారు. మహిళల్లో ఎక్కువగా సంభవించే సర్వైకల్ క్యాన్సర్ కు వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చినందున ఆడపిల్లలందరూ తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకుని సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్త పడగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి జి.కిరణ్ బాబు, ప్రెసిడెంట్ ఎలక్ట్ వై.నాగేశ్వరరావు, క్లబ్ కౌన్సిలర్ డా.పి.విశ్వేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి జి.నరేష్, పూర్వ అధ్యక్షులు ఎం.రమణమూర్తి, బి.శంకరరావు, కె.వెంకటేశ్వరరావు, ఎ.సుబ్రహ్మణ్యేశ్వర రావు, పొన్నూరు రామకృష్ణ, సభ్యులు కొల్లి శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జీవన్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

తారకరామా వాకర్స్ క్లబ్, గుడివాడ ఆధ్వర్యంలో.. : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగు మాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం ఆవరణలో ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కొరకు ప్లెకార్డులు ప్రదర్శన, కరపత్రములు పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ గవర్నర్ పొన్నూరు రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం లో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ జిల్లా 204 ప్రధాన కార్యదర్శి చిన్నం గంగాధర్ రావు, డిప్యూటీ గవర్నర్ పామర్తి కేశవరావు, కార్యదర్శి బచ్చు రాధాకృష్ణ, సిహెచ్ మల్లిక్, కోలా వెంకటేశ్వరరావు, దర్శి సత్యనారాయణ, ఎం లక్ష్మీనారాయణ రెడ్డి, పి నాంచారయ్య, చలువాది వెంకట మోహన్ రావు, ఎం పరాసర్, మహంకాళి వీర శేఖర్, తాతా భాస్కరరావు, ఎ.వి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ పనుల్లో దోపిడీ చేద్దామంటే కూటమి ప్రభుత్వంలో కుదరదు..

● నందివాడ మం॥లోనీ దోసపాడు ఛానల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..

నిర్వహణ సక్రమంగా లేక శిథిలావస్థకు చేరుకోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే..



గుడివాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : కాంట్రాక్టర్లు అవినీతి వైకాపా మత్తు నుండి బయటకు రావాలని... ఇరిగేషన్ పనుల్లో దోపిడీ చేద్దాం అనుకుంటే కూటమి ప్రభుత్వంలో కుదరదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హెచ్చరించారు. నందివాడ మం॥లోనీ దోసపాడు ఛానల్ కాలువను ఎమ్మెల్యే రాము బుధవారం పరిశీలించారు. నెహ్రోలి డ్రాప్ నుండి ఇలపర్రు రెగ్యులేటర్ కింద వరకు రైతులు మరియు అధికారులతో కలిసి ఆయన ద్విచక్ర వాహనంపై పర్యటించారు. కాలువలో తూడు, గుర్రపు డెక్క పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండడాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలువ నిర్వహణ పనులు అంతంతమాత్రంగా చేయడంతో దోసపాడు ఛానల్ శిథిల వస్థకు చేరుకోవడాన్ని ఎమ్మెల్యే రాము గుర్తించారు. నీటి ప్రవాహానికి అడ్డు తొలగింపు పనులు అంతంత మాత్రం గానే జరుగుతున్నాయని రైతులు ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు. కాలువలో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. గుడివాడ నియోజకవర్గంలోనీ ఇరిగేషన్ కాలువల్లో తూడు, గుర్రపు డెక్క తొలగింపు పనుల్లో అలసత్వంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటానని రైతులకు ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఇరిగే షన్ డి.ఈ భరత్, డీ.సీ చైర్మన్లు బొమ్మన బోయిన ఏసుబాబు, యార్లగడ్డ రవి, వైస్ చైర్మన్ నంబూరి రాకేష్, డబ్ల్యూ డబ్ల్యూ ఏ అధ్యక్షుడు సురేష్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మండల టిడిపి నాయకులు చాట్ర గడ్డ రవికుమార్, ఉప్పల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సర్పంచ్ రాధాకృష్ణ, రాపూరి ఏడుకొండలు, నెరుసు నాగరాజు, డ్రైనేజీ ఏఈలు అనిల్, అరుణ్, పలువురు నీటి సంఘాల అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడుతూ చదవాలి.. అప్పుడే మంచి ఫలితాలు ఉంటాయి..

● బాగా చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలి ● విద్యార్థి జీవితంలో పదో తరగతి పరీక్షలు చాలా కీలకమైనవి ● సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ● రాత్రి 8.30 గంటల సమయంలో వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ● ప్రత్యేక స్టడీ తరగతుల నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించిన లక్ష్మీశ

విజయవాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అనేవి కీలక దశ అని.. బాగా చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత కోర్సుల దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు. ఇష్టపడుతూ చదవడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం రాత్రి 8.30 గంటల సమయంలో విజయవాడలోని కస్తూరిబాయి పేట సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. ఏ ఒక్క విద్యార్థీ పరీక్షల్లో ఫెయిల్ కాకుండా ప్రతిఒక్కరిపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఈ సందర్భంగా వసతి గృహ అధికారులను ఆదేశించారు. మార్చి 17 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతకు కృషిచేయాలని.. చిన్నారులను తమ పిల్లలుగా భావించి, ప్రత్యేక శ్రద్ధపెట్టి అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కృషిచేయాలన్నారు. సబ్జెక్టు నిపుణులు, ట్యూటర్లతో ప్రత్యేక శిక్షణ ఇప్పించడం, విద్యార్థులు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో ఆయా అంశాలపై పట్టు సాధించేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల పురోగతిని పరిశీలించాలన్నారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి.. బాపూజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు కృషిచేయాలని కలెక్టర్ వివిధ తరగతుల చిన్నారులకు సూచించారు. చిన్నారులకు పోషకాహారం అందించడంలోనూ, వ్యక్తిగత శుభ్రత పాటించే విషయంలోనూ వసతి గృహ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఈ సమయంలో అలవర్చుకున్న మంచి అలవాట్లే బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఇష్టపడుతూ చదవాలని అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. భవిష్యత్తులో మీరు ఏమి కావాలనుకుంటున్నారు.. అంటూ విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట హాస్టల్ వార్డెన్ కృష్ణకుమారి ఉన్నారు.

ట్రాఫిక్ చట్టాలపై అవగాహన ఉండాలి - డిటిసి ఎ మోహన్

విజయవాడ,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరి లోనూ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ప్రమాదాలను నివారించగ లుగుతామని డిటిసి ఏ మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డులోని పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్ నందు బుధవారం నాడు రవాణా, పోలీస్ శాఖలు బీమా కంపెనీలు, ఎన్జీవోస్ లతో ట్రాఫిక్ చట్టాలపై సెమినార్ డిటిసి ఏ మోహన్, డిసిపి (ట్రాఫిక్) విజయవాడ ఎం. కృష్ణ మూర్తి నాయుడు, ఎడిసిపి.ట్రాఫిక్ విజయవాడ ఎవిఎల్ ప్రసన్న కుమార్ నిర్వహించారు. ఈసందర్భంగా డిటిసి ఏ మోహన్ మాట్లాడుతూ వాహ నాల నడిపే డ్రైవర్లు నిర్లక్ష్యం వహించి ప్రమాదాలకు గురిచేస్తే హిట్ అండ్ రన్ కొత్త చట్టంతో డ్రైవర్లకు ఎదురయ్యే సమస్యలను వివరించారు. అతి వేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వలన ప్రమాదానికి గురై మరణించి నట్లయితే ఆప్రమాదాలకు పాల్పడే డ్రైవర్లకు పడే శిక్షలను జరిమానాలను వివరించారు. జీవో నెంబర్ 21 ద్వారా కాంపౌండింగ్ ఫీజులు గురించి మాట్లాడారు. రోడ్డు భద్రతపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల గురించి, గుడ్ సమారిటన్ గురించి ఆయన తెలియజేసారు. ట్రాఫిక్ నిబంధనలు 183, 184,185, హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం, అతివేగం, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్ వంటి ఉల్లంఘనల గురించి వివరిం చారు. డిసిపి (ట్రాఫిక్) విజయవాడ ఎం. కృష్ణ మూర్తి నాయుడు, ఎడిసిపి. ట్రాఫిక్ విజయవాడ ఎవిఎల్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినట్లయితే దగ్గర్లో ఉన్న పోలీసులకు వెంటనే తెలియ జేయాలని కోరారు. అలా కాకుండా అక్కడి నుండి పారిపోతే డ్రైవర్ కు జైలు శిక్ష, జరిమానా కూడా విధించబడుతుందని తెలిపారు. డ్రైవర్లు సం ఘటన స్థలంలోనే ఉండి గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించడంలో సహాయపడతారని ఉద్దేశ్యంతో చట్టంలో జరి మానాలను పెంచడం జరిగిందన్నారు. దేశంలో ఏటా వేలాది మంది ప్రాణాలను బలిగొంటున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా పోలీసు అధికారులు, వాహనాల బీమా కంపెనీ అధికారులు, ఎన్జీవోస్ పాల్గొన్నారు.

రంగ రంగ వైభవంగా సాగిన శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి రథ యాత్ర

● పాల్గొన్న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

ఆగిరిపల్లి, ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : ఆగిరిపల్లి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయాన్ని రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన దేవాలయాల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యత నాది అని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఆగిరిపల్లి శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మి నరసింహ స్వామి వారి రథ యాత్ర మొదటిగా ఆగిరిపల్లి పెదకొ టాయం సెంటర్లో ప్రత్యేక పూజలు నిర్వహి చిన తదనంతరం రథ యాత్రను రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమా చార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ యాత్ర పెద కొటాయం సెంటర్ నుండి స్టేటుబ్యాంక్ వీధి చిన కొ టాయం మీదగా 4 మాడ వీధుల్లో గ్రామ పురవీధుల్లో సాగిన యాత్రకు పెద్ద ఎత్తున భక్తుల మొక్కులు తీర్చుకొంటూ స్వామికి పూజలు టెంకాయలు సమర్పిస్తూ భక్తులు తమ భక్తిని చాటారు. గ్రామ ప్రముఖ వీధులగుండా సాగి చివరిగా బస్ స్టాండ్ సెంటర్లో గల రథ శాలకు చేరుకుంది.. ఉదయం 8 గంటల నుండి చివరి వరకు నిర్విరామముగా రథాన్ని లాగి భక్తులకు ఉత్సాహాన్ని నింపిన మంత్రి. మంత్రి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు..శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథ సప్తమి వేడుకలు రంగ రంగ వైభవంగా అందరి సహకారంతో జరిగాయన్నారు. స్వామి వారి రథ యాత్ర ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి మొదటిగా గ్రామ ప్రజలు నాయకులు పెద్దలు మహిళలు చిన్నారులు కోలాట భజనలతో భాజా భజింత్రాలతో మేల తాలాలతో బాణా సంచల వెలుగులతో పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు... అనంతరం మంత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. తదనంతరం మంత్రి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారికి ప్రార్థించానన్నారు. ఆగిరిపల్లి గ్రామాన్ని స్మార్ట్ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అన్నారు...వచ్చే ఏడాది స్వామి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు, త్వరలో రూ,2 కోట్ల తో నిర్మించే ఘాట్ రోడ్డు ప్రారంభిస్తామన్నారు. స్వామి వారి సన్నిధిని సకల సదు పాయాలు, సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు,గ్రామంలో కల్వర్టు త్వరలో నిర్మిస్తానని,ప్రత్యేక నిధులతో సి.సి రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి అన్నారు. గతంలో 2014- 2019 ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు కూడా డబ్బులు ఇచ్చే బాధ్యత నాది అన్నారు.. గ్రామంలో ఒక్క పూరిల్లు లేకుండా వచ్చే మార్చి నుండి రూ,3.50లక్షలతో పక్కా ఇళ్లు కట్టిస్తానని మంత్రి తెలిపారు...అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అందరికీ పెన్షన్లు, అర్హులైన వికలాంగులందరికి పెన్షన్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు.. స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని,ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు...నూజివీడు నియోజకవర్గ ప్రజలు,జిల్లా,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.. స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషిం చారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు. కోరిన కోరికలు తీర్చే స్వామి శోభనాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతో పాడి పంటలు విరివిగా పండి రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు..స్వామి వారి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు అంతా మేలు జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు, చిన్నారులు, అధికారులు, తహశీల్దార్, దేవాలయ కార్యదర్శి నాయకులు,తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు, గ్రామ పెద్దలు భక్తులు, స్వామి వారి ఆశీస్సులు పొందారు..

మార్చి 5 నుంచి ఉపవాస స్వస్థత ప్రార్థనా సదస్సులు

మైలవరం ఆర్.సి.యం విచారణ సంఘ పెద్దల సమావేశము

మైలవరం,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : మార్చి 5 వ తారీఖు నుంచి 40 రోజుల తపస్సుకాల ఉపవాస స్వస్థత ప్రార్థనా సదస్సులు జరగనున్నట్లు మైలవరం ఆర్ సి యం విచారణ గురువు రెవ ఫా అనిల్ ఫ్రాన్సిస్ బుధవారం తెలిపారు. మైలవరం శాంతినగర్ లోని విచారణ దేవాలయం పరిధిలోని 16 గ్రామాలకు చెందిన సంఘములలోని సంఘపెద్దల ను బుధవారం సాయంత్రం చేరపిలచి సమావేశము నిర్వహించా రు.ఈ సందర్భంగా విచారణ గురువు అనిల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ 40 రోజుల "తపస్సుకాల ఉపవాస స్వస్థత ప్రార్థనా సదస్సులు "కార్యక్రమం నిర్వహణ నిమిత్తమై, ఒక్కొక్క గ్రామములో మూడేసి రోజుల తేదీలు ఖరారు, అతిథి గురువులరాక, ఖర్చుల తాలూక వ్యయము అంచనా, ఇలాగా

దేశ రాజధానిలో అవార్డు అందుకున్న ఉప్పాల హారికా రాము

పెడన,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : దేశ రాజధాని న్యూఢిల్లీలో కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక రాము అవార్డు అందుకున్నారు. ప్రతిష్టాత్మకమైన చార్టెడ్ అకౌంట్స్ సంస్థ అయిన ఐ సి ఏ ఐ వారు కృష్ణాజిల్లా పరిషత్ కు 2023-24 సంనకు గాను ఈ అవార్డు బహుకరించారు. అత్యుత్తమంగా అకౌంట్స్ నిర్వహించినందులకు అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ అత్యున్నత పురస్కారమును ఢిల్లీలో యశోభూమి కన్వెన్షన్ సెంటర్ లో జాతీయ అంతర్జాతీయ స్థాయి లో వివిధ విభాగాలకు పురస్కారాలు అందిచారు. ఇందులో భాగంగా ఉప్పాల హారిక రాము అత్యున్నత పురస్కారమును అందుకోవడం జరిగింది.

గాయం పాడులో శ్రీరామ సీత లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

పెడన,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : పెడన మండలం పురివి శివారు గాయంపాడు లో నూతనంగా శ్రీ కోదండ రామాలయం నిర్మితమైనది. శ్రీ రామ సీతా లక్ష్మణ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈనెల 5 తేదీ నుండి మూడు రోజులపాటు ఈ కార్యక్రమాలు జరిగాయి. గోపూజ వేద స్వస్తి మూర్తులకు తృష్ణినయనం ఆలయ శాల ప్రదక్షిణము ప్రవేశ బలి గురు అనుకునే దీప ప్రజ్వలన గణపతి పూజ పుణ్యాహవాచనం పంచగవ్య స్థాపన జరిగినవి. ఈరోజు ఉదయం 11 గంటల 24 నిమిషాలకు రోహిణి నక్షత్ర యుక్త మేష లగ్న మందు యంత్రస్థాపన బింభిస్తాపన అష్ట బంధనం జీవన్యాసం కుంభాభిషేకం గోవిష్ణు దర్శనం శాంతి కళ్యాణం మహా నైవేద్యం అగ్ని ఉద్వాసన ఆవ బ్రదర్ స్నానం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయిన శివ నాగేంద్ర దంపతులు చిట్టూరి తాండవ కృష్ణ దంపతులు ఉప్పలపాటి సత్యనారాయణ దంపతులు మైనేని బెనర్జీ బాబు దంపతులు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ డైరీ ను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ గోపాలరావు

పెడన,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : మున్సిపల్ కమిషనర్ మన్నం గోపాల రావు బుధవారం ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన టౌన్ ప్లానింగ్ - 2025 డైరీ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ విభాగమునకు ఎంతో అవసరమైన ప్రాముఖ్యత కలిగిన మార్గదర్శక గ్రంథమని ఈ డైరీ ని పేర్కొన్నారు. ప్లానింగ్ సెక్రటరీలు తమ రోజువారీ విధుల నిర్వహణలో వివిధ నిబంధనలు కార్యాచరణ విధానాలు అత్యవసరమైన సమాచారం తేలికగా పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. నూతన సంవత్సరానికిగాను రూపొందించిన ఈ డైరీ సమగ్ర సమాచారంతో అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందని దీని తయారీలో కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ ప్రతినిధులకు, సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మన్నం గోపాలరావు టీపీవో సృజన కుమారి టౌన్ సర్వేయర్ నాగరాజు మరియు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు

ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మెజారిటీ సాధించేలా నాయకత్వం బాధ్యత వహించాలి

● శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్

పెడన,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గం లోని గూడూరు గ్రామంలో టిడిపి జనసేన బిజెపి మండల అధ్యక్షులు కార్యదర్శులు యూనిట్ క్లస్టర్ ఇన్చార్జిలతో బుధ వారం ఆత్మీయ సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో పెడన నియోజకవర్గ శాసనస భ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పెడన నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు గొట్టుముక్కల రఘురామరాజు ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మంచి మెజారిటీ సాధించేలా పెడన నియోజకవర్గ పరిధిలోని నాయకత్వం బాధ్యత వహించాలని శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో 30మంది ఓటర్లకు ఒక ఇంచార్జ్ ని యమించేలా మండల నాయకులు చూడాలని కోరారు. మండల టిడిపి అధ్యక్షులు డీసీ చైర్మన్ పోతన స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎండి రఫీ కట్ట ము నీశ్వరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు

గూడూరు ఆసుపత్రిలోనూ 'స్టెమి' గుండెకు భరోసా

పెడన,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గంలోని గూడూరు సామజిక ఆరోగ్య కేంద్రం లోనూ గుండెకు భరోసా వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని సూపరిండెంట్ డాక్టర్ వి నరేంద్ర తెలిపారు. బుధవారం ఆసు పత్రిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావే శంలో దీనికి సంబంధించిన వివరాలను ఆసు పత్రి వైద్య బృందంతో కలిసి వెల్లడించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుండెపో టు లక్షణాలు ఉన్న వారిని ఛాతి నొప్పి వచ్చిన గంట వ్యవధిలో ఆసుపత్రికి తీసుకువచ్చినట్లైతే వైద్యులు ఈసీజీ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేస్తారని వివరించారు. గుండెపోటు నిర్ధారణ అయితే రూ 45వేలు ఖరీదైన ఇంజక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుం దన్నారు. మెరుగైన చికిత్సకు వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక అంబులెన్సు లో విజయ వాడకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు సద్వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు ఎమ్ డి కెఏ ఖాన్ హరిరంగప్రసాద్ ఇనాయత్ అలీ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు

నవజ్యోతి కళాశాలలో రోడ్డు భద్రత పై ఎస్సై పైడి బాబు అవగాహన సదస్సు

కృత్తివెన్ను, ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : రోడ్డు భద్రత వార్షికోత్సవాల్లో భాగంగా కృతివెన్ను ఏ స్ ఐ ఏ పైడిబాబు కృతివెన్ను మండలం సీతనపల్లి గ్రామం శ్రీ నవజ్యోతి కాలేజీ నందు విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ లో భాగంగా హైవేపై ఉండే సైన్స్ & సింబల్స్ వివరాలు తెలిపారు, రోడ్ సేఫ్టీ లో భాగంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థినీ విద్యార్థులు ఖచ్చితంగా RTA మచిలీపట్నం వారి వద్ద నుండి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచనలు చేశారు, యాక్సిడెంట్ జరిగిన తర్వాత గోల్డెన్ అవర్ యొక్క ప్రాము ఖ్యత గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు, వార్షికోత్సవంలో భాగంగా బుధవారం నాడు విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ మరియు రోడ్డు భద్రతకు కు సంబంధించి వివిధ అంశాలపై పోటీ పరీక్ష నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కృతివెన్ను ఎస్ఐ పైడి బాబు , సిబ్బంది మరియు కాలేజీ యాజమాన్యం సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాజా గాఅమానుల్లా బేగ్

పెడన,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : గూడూరు మండల ప్రభుత్వ ఖాజీ గా అమానుల్లా బేగ్ నియమితులయ్యారు. పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నియామకపుపత్రాన్ని బుధవా రం అందజేశారు.. గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, కార్పొరేషన్ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు కూటమి నాయకులు ఉమా సాయి రాం గోపి నాగబాబు,ఎన్ ఏ బేగ్,మొహమ్మద్ సలీమ్ రోషన్, మాకి నుల్లా, అజీమ్ తదితరులు అభినందనలు తెలిపారు , తన నియమకానికి సహకరించిన పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అమానుల్లా బేగ్ కృతజ్ఞతలు తెలిపారు,

శ్రీ నాగేశ్వర స్వామి వారి హుండీ రాబడి రూ 4,11,177/-

కృత్తివెన్ను,ఫిబ్రవరి 5 (వార్తాప్రభ) : స్థానిక కృత్తివెన్ను గుడిదిబ్బ లో కొలువై ఉన్న శ్రీ నాగేశ్వర స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలు మొక్కుబడుల లెక్కింపు ప్రక్రియ బుధవారం ఉదయం 11 గంటల నుండి మచిలీపట్నం దేవాదాయ శాఖ తనిఖీదారు కె శ్రీనివాసరావు పరివేక్షణలో ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు నిర్వహణలో హుండీలు లెక్కింపు నిర్వహిం చగా శ్రీ నాగేశ్వర స్వామి వారి హుండీల ద్వారా రూ3,78,908/- రూపాయలు శ్రీ సత్యనారా యణ స్వామి వారి హుండీ ద్వారా రూ 32,269 /-రూపాయలు మొత్తం వెరసి రూ4,11, 177/- ఆదాయంగా వచ్చినదని మొత్తం 10 నెలలకు గాను వచ్చిన కానుకలు అని ఆలయ ఈవో పేర్కొన్నారు హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు

గ్రామ పంచాయితీ కార్యాలయం,యండపల్లి టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 **తేది. 04.02.2025.**

కృష్ణాజిల్లా,కృత్తివెన్ను మండలం యండపల్లి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది. 01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 12.02.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

వ.నెం	పని వివరము	కాల పరిమితి	ధరావత్తు
1)	ట్యాంక్ ఆపరేటర్గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
2)	ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును
3. ఇతర ఏ విషయములయందైనను గ్రామ పంచాయితీ వారిదే తుది నిర్ణయము

సం/- పిన్నింటి ప్రభుప్రసాద్
సర్పంచ్
యండపల్లి గ్రామ పంచాయితీ

సం/- గంధం ఉమామహేశ్వరి
కార్యదర్శి
యండపల్లి గ్రామ పంచాయితీ

గ్రామ పంచాయితీ కార్యాలయం,పోసినవారిపాలెం టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 **తేది. 04.02.2025.**

కృష్ణాజిల్లా,గూడూరు మండలం, పోసినవారిపాలెం గ్రామ పంచా యితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది. 01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 10.02.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

వ.నెం	పని వివరము	కాల పరిమితి	ధరావత్తు
1)	ట్యాంక్ ఆపరేటర్గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
2)	ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
3)	స్వీపర్గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- పిండి రమాదేవి
సర్పంచ్
పోసినవారిపాలెం గ్రామ పంచాయితీ

సం/- ఉమాదేవి
కార్యదర్శి
పోసినవారిపాలెం గ్రామ పంచాయితీ

గ్రామ పంచాయితీ కార్యాలయం, కమలాపురం టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెంబర్ /2025 **తేది. 03.02.2025.**

కృష్ణాజిల్లా, పెడన మండలం, కమలాపురం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది. 01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు, ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 10.02.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

వ.నెం	పని వివరము	కాల పరిమితి	ధరావత్తు
1)	స్వీపరు గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
2)	ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- గుడి సేవ శ్రీనివాసరావు
సర్పంచ్
కమలాపురం గ్రామ పంచాయితీ

సం/- వి.హెచ్.ఏ.కె.బాలాజీ
కార్యదర్శి
కమలాపురం గ్రామ పంచాయితీ

గ్రామ పంచాయితీ కార్యాలయం,నీలిపూడి టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 **తేది. 04.02.2025.**

కృష్ణాజిల్లా,కృత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది. 01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 11.02.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

వ.నెం	పని వివరము	కాల పరిమితి	ధరావత్తు
1)	ట్యాంక్ ఆపరేటర్గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
2)	ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
3)	పారిశుద్ధ్య పనులు చేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును
3. ఇతర ఏ విషయములయందైనను గ్రామ పంచాయితీ వారిదే తుది నిర్ణయము

సం/- పాశం కృష్ణ
సర్పంచ్
నీలిపూడి గ్రామ పంచాయితీ

సం/- కునసాని నిరీష
కార్యదర్శి
నీలిపూడి గ్రామ పంచాయితీ

గ్రామ పంచాయితీ కార్యాలయం,కొమాళ్ళపూడి టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 **తేది. 04.02.2025.**

కృష్ణాజిల్లా,కృత్తివెన్ను మండలం కొమాళ్ళపూడి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది. 01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 10.02.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

వ.నెం	పని వివరము	కాల పరిమితి	ధరావత్తు
1)	ట్యాంక్ ఆపరేటర్గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
2)	ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును
3. ఇతర ఏ విషయములయందైనను గ్రామ పంచాయితీ వారిదే తుది నిర్ణయము

సం/- ప్రత్తిపాటి అనూష
సర్పంచ్
కొమాళ్ళపూడి గ్రామ పంచాయితీ

సం/-గంధం ఉమామహేశ్వరి
కార్యదర్శి
కొమాళ్ళపూడి గ్రామ పంచాయితీ

గ్రామ పంచాయితీ కార్యాలయం,చెరుకుమిల్లి టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 **తేది. 04.02.2025.**

కృష్ణాజిల్లా,కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది. 01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 13.02.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

వ.నెం	పని వివరము	కాల పరిమితి	ధరావత్తు
1)	ట్యాంక్ ఆపరేటర్గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
2)	ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును
3. ఇతర ఏ విషయములయందైనను గ్రామ పంచాయితీ వారిదే తుది నిర్ణయము

సం/- పట్టపు కృపావేణి
సర్పంచ్
చెరుకుమిల్లి గ్రామ పంచాయితీ

సం/- యక్కల మహేశ్వరరావు
కార్యదర్శి
చెరుకుమిల్లి గ్రామ పంచాయితీ

గ్రామ పంచాయితీ కార్యాలయం,కంకటావ టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 **తేది. 04.02.2025.**

కృష్ణాజిల్లా,గూడూరు మండలం, కంకటావ గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది. 01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 15.02.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

వ.నెం	పని వివరము	కాల పరిమితి	ధరావత్తు
1)	ట్యాంక్ ఆపరేటర్గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
2)	ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
3)	స్వీపర్గా పనిచేయుటకు ఇద్దరు వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- మద్దాల వీర వెంకట మోహన్‌రావు
సర్పంచ్
కంకటావ గ్రామ పంచాయితీ

సం/- పెనుమాల సుజాత
కార్యదర్శి
కంకటావ గ్రామ పంచాయితీ

గ్రామ పంచాయితీ కార్యాలయం,మునిపెడ టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 **తేది. 04.02.2025.**

కృష్ణాజిల్లా,కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది. 01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 14.02.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

వ.నెం	పని వివరము	కాల పరిమితి	ధరావత్తు
1)	ట్యాంక్ ఆపరేటర్గా పనిచేయుటకు రెండు వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
2)	ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
3)	స్వీపర్గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును
3. ఇతర ఏ విషయములయందైనను గ్రామ పంచాయితీ వారిదే తుది నిర్ణయము

సం/- పిన్నింటి శ్రీదేవి
సర్పంచ్
మునిపెడ గ్రామ పంచాయితీ

సం/- బొర్రా నరసింహస్వామి
కార్యదర్శి
మునిపెడ గ్రామ పంచాయితీ

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188